శుభోదయం!
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 285 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | మంగళవారం 6 జనవరి 2026



## బియ్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్

- చైనాను దాటేసిన భారత్
- ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఉత్పత్తిదారుగా భారత్
- 184 కొత్త పంట వంగడాలను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం
- దిగుబడి పెంచే విత్తనాల అభివృద్ధిలో కీలక ముందడుగు
- పప్పులు, నూనె గింజల ఉత్పత్తి పెంచాలని శాస్త్రవేత్తలకు సూచన


# మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోండి

- పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా
- సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ఫైల్ చేయమని సూచన
- కేంద్ర ప్రభుత్వ కమిటీకి తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనలను పరిశీలించి, అవసరమైతే ప్రాజెక్టును ఆపే నిర్ణయాధికారాన్ని ఇస్తాం.
- మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకుని అవకాశం ఇచ్చారు



**ఢిల్లీ**

పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్ విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్ట్‌పై మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునేందుకు ప్రయత్నించండి అంటూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సూచించారు. అనంతరం, కేసు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా చేశారు. కాగా, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. ఈ ప్రాజెక్టుతో గోదావరిలో తమ వాటా తగ్గుతుందని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్‌కు సంబంధించి మూడు పరిష్కారాలను సుప్రీంకోర్టు సూచించింది. సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ఫైల్ చేయమని సూచన కేంద్ర ప్రభుత్వ కమిటీకి తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనలను పరిశీలించి, అవసరమైతే ప్రాజెక్టును ఆపే - మిగతా3లో



## జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం

- తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమన్న చంద్రబాబు
- కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం చేసి తీరతామని స్పష్టీకరణ
- తెలంగాణ సుప్రీంకోర్టుకు వెళ్లిన వేళ సీఎం కీలక వ్యాఖ్యలు

**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న నదీ జలాల పంపకాల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుందామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమని, ఐక్యంగా ఉంటేనే దేశంలో అగ్రస్థానానికి చేరుకోగలమని ఆయన అన్నారు. సోమవారం గుంటూరులో జరిగిన మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన ప్రసంగించారు. పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఆపాలంటూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును - మిగతా3లో



## అమెరికా నిర్బంధంలో వెనెజువెలా అధ్యక్షుడు...

- ఘాటుగా స్పందించిన చైనా
- ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని అమెరికా ఉల్లంఘిస్తోందన్న చైనా విదేశాంగ మంత్రి
- ఏ దేశానికి అంతర్జాతీయ జడ్జిగా వ్యవహరించే అర్హత లేదని వ్యాఖ్య
- బలప్రయోగాన్ని చైనా ఎప్పుడూ సమర్థించదన్న వాంగ్ యీ

## సముద్ర ప్రతాప్ నౌక జలప్రవేశం



- నౌకా నిర్మాణం, మారిటైం సామర్థ్యం కలిగిన దేశాల్లో భారత్ ఓ కీలక అడుగు
- సముద్ర ప్రతాప్ నౌకను గోవా షిప్‌యార్డు సంస్థ నిర్మించింది
- సుమారు 60 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో సముద్ర ప్రతాప్‌ను తయారు చేశారు
- మారిటైం పొల్యూషన్, ఫైర్ ఫైటింగ్, సముద్ర , పర్యావరణ రక్షణతో పాటు కోస్తా తీర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించనున్నది

## అత్యాచారం కేసులో దోషి.. పెరోల్‌పై 15వ సారి బయటకు వచ్చిన డేరా బాబా

- 40 రోజుల పెరోల్ పొందడంతో సునారియా జైలు నుంచి బయటకొచ్చిన గుర్మీత్
- 2017లో దోషిగా తేలినప్పటి నుంచి 15వసారి పెరోల్
- సిర్సాలోని డేరా ప్రధాన కార్యాలయంలో ఉంటాడని గుర్మీత్ అధికార ప్రతినిధి వెల్లడి



# ప్రపంచంలో 10 కోట్ల మంది తెలుగు మాట్లాడేవారున్నారు

- తెలుగు మహాసభకు 40 దేశాల నుంచి ప్రతినిధులు రావడం హర్షించదగ్గ విషయం
- వందలాది భాషలు ఉన్నా.. ఆరు భాషలకు ప్రాచీన హోదా.. అందులో తెలుగు ఉండడం గర్వకారణం
- 3వ ప్రపంచ తెలుగు మహాసభలో సీఎం చంద్రబాబు




**గుంటూరు**

ప్రపంచంలో 10 కోట్ల మంది తెలుగు మాట్లాడేవారు ఉన్నారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గుంటూరులో జరుగుతున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభకు సీఎం చంద్రబాబు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మాతభాషకు ఇచ్చే గౌరవ వందనమే ప్రపంచ తెలుగు మహాసభలు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన ఎన్టీఆర్ పేరుతో వేదిక ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది. వందలాది భాషలు ఉన్నా... కేవలం ఆరు భాషలకు ప్రాచీన హోదా - మిగతా3లో



## ఈ ప్రపంచం డొనాల్డ్ ట్రంప్ ముందు మోకరిల్లదు

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ప్రపంచంలోని జనాభాను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు.
- ఎవరు రాజ్య విస్తరణకు ప్రయత్నించినా దాన్ని ఎక్కువ కాలం కొనసాగించలేరు
- హిట్లర్, ముస్సోలినీ లాంటి వాళ్లు కూడా అలాంటి ప్రయత్నాలు చేసి కనుమరుగై పోయారు
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

# 'ఆదరణ3' పథకం ద్వారా ఆధునిక పనిముట్లు

- బీసీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం తెస్తాం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత



**విజయవాడ**

'ఆదరణ3' పథకం ద్వారా సాంకేతికతతో కూడిన ఆధునిక పనిముట్లు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. విజయవాడ రూరల్ గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ లో సోమవారం ఏపీ బెస్త సంక్షేమ అభివద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా బొమ్మన్ శ్రీధర్, డైరెక్టర్లు ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో తొలుత వ్యాస మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సవిత మాట్లాడుతూ.. బీసీ కార్పొరేషన్లకు గతంలో ఎన్నడూ లేనివిధంగా పూర్వ వైభవం తీసుకువచ్చి జనాభా దామాషా ప్రకారం నిధులు - మిగతా3లో

# వెనెజువెలా దేశంపై అమెరికా దురాక్రమణ అత్యంత అరాచకం

**బి సురేష్**

గుంతకల్లు ప్రతినిధి, పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):

వెనిజులా పై అమెరికా దాడి అత్యంత అరాచక సంఘటనని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి బి సురేష్ అన్నారు ఎందుకు నిరసనగా సోమవారం పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా బి సురేష్ మాట్లాడుతూ లాటిన్ అమెరికాలోని వెనెజువెలా దేశ అధ్యక్షుడు నికోలస్ మధురో ఆయన భార్యను ఈ నెల మూడో తారీకున అమెరికా మిలిటరీ సైన్యం వారి బంగ్లాను చుట్టుముట్టి వారిని బందీలుగా చేసుకొని అమెరికా దేశానికి తీసుకువెళ్లి విచారణ జరుపుతామని ప్రకటించడాని వెనెజువెలా దేశ సార్వభౌమత్యశీ పైన జరిగిన దాడిగానే చూస్తూ ఈ దుర్మార్గమైన దాడిని మేము తీవ్రంగా ఖండిస్తూ వ్యతిరేకిస్తున్నాము. వెనెజువెలా దేశం నుండి అమెరికాకు మాదకద్రవ్యాలు అక్రమ రవాణా అవుతున్నాయని అందుకు ఆ దేశ అధ్యక్షున్ని బాధ్యులు చేసి శిక్షిస్తామని ప్రకటించడం జరుగుతున్నది. అయితే వెనెజువెలా దేశంలో ఉన్న చమురు బావులు, వజ్రాలు, బంగారు నిక్షేపాలను స్వాధీనం చేసుకోవడం కోసమే ఆ దేశం మీద అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దాడి చేయించడం జరిగినది. ఐక్యరాజ్యసమితి నిర్ణయాలను అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా అమెరికా




నడుచుకుంటూ ప్రపంచ దేశాల మీద తన ఆధిపత్యాన్ని నిలుపుకోవాలని ప్రయత్నిస్తుండడంతో ఇప్పటికే ఇజ్రాయిల్ కు సపోర్ట్ చేసి పాలస్తీనా పైన యుద్ధం చేసి ఆ దేశాన్ని నేలమట్టం చేసి వేలాది మందిని హత్యలు చేస్తూ లక్షలాది మంది ప్రజలను నిరాశ్యులను చేయడం జరిగినది. ఉక్రెయిన్ ను రష్యా దేశం మీదకి రెచ్చగొట్టి రెండు దేశాల మధ్య యుద్ధాన్ని చేయించడం జరిగినది. ఇవే కాకుండా ఇరాన్ ఇరాక్ ఆఫ్ఘనిస్తాన్ అనేక దేశాల విషయాల్లో కలగజేసుకుంటూ తన ఆధిపత్యాన్ని కొనసాగించడానికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రయత్నించడం జరుగుతున్నది. అమెరికా యుద్ధోన్మాదం చర్యల మీద ప్రపంచవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తం కావడం జరుగుతున్నది.వెంటనే వెనెజువెలా దేశ అధ్యక్షుడు మధురోను వారి భార్యను విడుదల చేయాలి, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ , డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు రామ్ దాస్, షేక్షావలి, నారాయణ, భాష, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ సింగల్ విండో చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



పామూరు అనిల్ గార్డెన్స్ లో రుసుం ఖాసిం పీరా గారి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి సీనియర్ నాయకులు సిఎస్పురం మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయళ్ళ నారాయణరెడ్డి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు వరికూటి హనుమంతురావు, ఇండ్ల ప్రసాదు, ఇండ్ల రామకృష్ణ, జర్నలిస్టులు ఎస్పీ నాయుడు, టి బాబురావు, ఎస్ డి రహిమాన్, తదితరులు పాల్గొన్నారు

## హాస్టల్ నిర్మాణం కోసం భూమి పూజ

ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్):



యర్రగొండపాలెం పట్టణంలోని మాచర్ల రోడ్ నందుగల గురుకుల పాఠశాల వద్ద 4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించే గురుకుల జూనియర్ కాలేజ్, హాస్టల్ నిర్మాణం కోసం యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరిఎరిక్షన్ బాబు కాలేజ్ ప్రిన్స్ పాల్ భూడితి పెద్దిరాజు తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం టెంకాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠ శాల, సిబ్బంది మండల అభివృద్ధి అధికారి బండారు శ్రీనీవాసులూ ఏయంసీ చైర్మన్ చేకూరిసుబ్బారావు యర్రగొండపాలెం మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి , కొత్త మాస్ సుబ్రమణ్యం మాగులూరి వెంకటేశ్వర్లు మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం కార్యక్రమం

పిడుగురాళ్ల టౌన్, రిపోర్టర్ శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్):



పిడుగురాళ్ల పట్టణ శ్రీ నందమూరి తారక రామారావు వ్యవసాయ శాఖ మార్కెట్ యార్డ్ లో ఈరోజు మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి గారి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు వడ్డవల్లి సర్వేశ్వరావు గారితో పాటు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు పాల్గొన్నారు,

## సచివాలయాలు తనిఖీ చేసిన ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి

నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు (శుభోదయం న్యూస్)



సచివాలయాల తనిఖీలో భాగంగా సోమవారం ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి చాగణం రాజుపాలెం సచివాలయాన్ని తనిఖీ చేసి అనంతరం గ్రామసభ నిర్వహించినారు తరువాత గుళించెర్ల సచివాలయం వెళ్లి అక్కడ రికార్డ్స్ ని తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో ఈ కేవైసీ. సిటిజెన్. యూ.ఎఫ్. ఎస్. మరియు బయోమెట్రిక్ అటెండెన్స్ చూసి తగు సూచనలు సలహాలు ఇచ్చినారు.

## నెల్లూరు జిల్లా పాలకులతో గూడూరు వెంకటగిరి శాసనసభ్యులు

నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు(శుభోదయం న్యూస్):





గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మరియు వెంకటగిరి శాసనసభ్యులు కురగొండ్ల రామకృష్ణ మరియు పెద్దలు జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్రలు నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ని జిల్లా ఎస్పీని పుష్పగుచ్చాలి ఇచ్చి సాలువ కప్పి మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

## రోడ్డు భద్రత మాసోత్సవాలు

రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్ - బసవరాజు శాస్త్రి (శుభోదయం న్యూస్):

జాతీయ రహదారి రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మోటార్ వాహనాల తనిఖీ అధికారి వై విశ్వనాథ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజీ, రాయదుర్గం నందు అవగాహనా సదస్సు విద్యార్థులు మరియు అధ్యాపకుల తో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపుగా 500 పైగా విద్యార్థులు మరియు ఉపధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్డు భద్రత యొక్క ముఖ్య ఉద్దేశాలు అవసరాలు తీసుకోవలసిన జాగ్రత్తలు కూలంకషంగా తెలియజేశారు. ఇతర అధ్యాపకులు తమ అనుభవాలు రోడ్డు భద్రత యొక్క అవసరాన్ని విద్యార్థులకు అర్థమయ్యేల క్షుణ్ణంగా వివరించారు.ఈ సందర్భంగా మోటార్ వాహనాల అధికారి అయిన వై విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ హెల్మెట్ మరియు సీట్ బెల్టు వాడకం యొక్క అవసరాలు వాడకపోవడం వల్ల జరిగే అనర్థాలు అదేవిధంగా




ప్రమాదాల వల్ల గాయపడ్డ కుటుంబాలు పడే ఇబ్బందులు కూలంకషంగా తెలియజేస్తూ. మత్తు పదార్థాలు వాడకం వల్ల వచ్చే ఇబ్బందులు మరియు ప్రమాదాలు జరిగే విధానము. ఓవర్లోడింగ్ వల్ల జరిగే అనర్థాలు. ట్రాక్టర్లు మరియు ఇతర సరుకు రవాణా వాహనాలలో ప్రయాణము ఎంత ప్రమాదకరమో అని.మరియు ఈ రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 31, 2026 వరకు వివిధ ప్రాంతాలలో వివిధ భద్రతా అంశాల మీద జరుగునని తెలియజేశారు.

## యర్రగొండపాలెం పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామ పంచాయతీ గ్రామ సభ







ఎర్రగొండపాలెం మండల్, రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):

మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం పట్టణంలోని పంచాయితీ కార్యలయం ఆవరణలో స్వచ్ఛ సంక్రాంతి –స్వచ్ఛ గ్రామ పంచాయితీ గ్రామసభ పంచాయితీ కార్యదర్శి పోట్లరామసుబ్బయ్య నేతృత్వంలో జరిగింది ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ బాద్యులు ఎరిక్షన్ బాబు ,మండల అభివృద్ధి అధికారి శ్రీనీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో గ్రామాలను అభివృద్ధి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని ప్రతి గ్రామానికి కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను తీర్మాణం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. గ్రామ సభలో పలువురు వక్తలు మార్కాపురం జిల్లా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఏయంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి కాపు నాయకులు తోటా మహేశ్ నాయుడు అర్యవైశ్య సంఘ అద్యక్షులు కొత్తమాసు సుబ్రమణ్యం పంచాయతీ సిబ్బంది, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు

## క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ కమిటీ నూతన అధ్యక్షునిగా డిపి యేసయ్య

దోర్నాల మండల, రిపోర్టర్ ఆవులయ్య(శుభోదయం న్యూస్):



మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల మండలం క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ కమిటీ నూతన అధ్యక్షునిగా డిపి యేసయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం సోమవారం రామచంద్ర కోట క్రీస్తు సంఘం చర్చి ఆవరణములో దోర్నాల మండలం క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అందరూ పాల్గొని, ఈ కార్యక్రమమును ముందుగా పాస్టర్స్ అందరూ ప్రార్థన ద్వారా ప్రారంభించారు. అందరూ సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో, గౌరవ అధ్యక్షులు, డి యోహన్. మండల ప్రెసిడెంట్, డీపీ యేసయ్య. వైస్ ప్రెసిడెంట్, డి యోబు. సెక్రటరీ, జె అబ్రహం నాయక్. జాయింట్ సెక్రెటరీ, వై ఆశీర్వాదం. కోశాధికారి, సిహెచ్ శ్యామ్. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, సింగా ఆవులయ్య. ఎం ఆనంద్. వై ప్రకాశం. అడ్వైజర్స్ ,ఎస్ దానియేలు. టి సురేష్. పి జాషువా. లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు సలహాలు





**ఇస్తున్న విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి.**

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):

పామూరు మండలం బోట్లగూడూరు గ్రామంలో సోమవారం మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు మరియు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ శ్రీ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారి ఆదేశాల ప్రకారం "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవక మిషన్" గ్రామసభ సర్పంచి ఎర్రగోళ్ల బాల గారి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శిలిలి శ్రీ అడుసుమల్లి ప్రభాకర్ చౌదరిలిలి పాల్గొని గ్రామసభను ఉద్దేశించి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కృష్ణమూర్తి, ఏపీవో మాల్యాద్రి, వెలుగు సిసి శ్రీను, కోటపాటి రాజా, ఫీల్డ్ అసిస్టెంట్ ఆవుల నరసింహం సచివాలయ సిబ్బంది, అంగనవాడి సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టక్కోలు గ్రామ పంచాయతీలో ఘనంగా "స్వచ్ఛ సంక్రాంతి గార్బేజ్

సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్. ( శుభోదయం న్యూస్):



స్వచ్ఛ సంక్రాతి సందర్భంగా, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారి నెత్రుత్వం లో, రాజంపేట ఇంచార్జి శ్రీ జగన్ మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో గ్రామాలను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన " కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామ సభ టక్కోలు గ్రామ పంచాయతీలో ప్రత్యేక అధికారుల సమక్షంలో ఈరోజు ఘనంగా నిర్వహించారు. గ్రామ సభలో ముఖ్యంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల అభివృద్ధి, శుభ్రత చర్యలపై విస్తృతంగా చర్చించి కీలక తీర్మానాలు చేశారు. చెత్త కేంద్రాల్లో తప్పనిసరిగా విద్యుత్, నీటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం, నాడెపు పిట్స్ నిర్మాణం, రంగులు వేయడం, ఫెన్సింగ్ లేదా కంపౌండ్ వాల్ నిర్మాణం వంటి అంశాలకు ఆమోదం తెలిపారు.అలాగే గ్రీన్ అంబాసిడర్ / షెడ్ మిత్ర నియామకం, వర్మీ కంపోస్ట్ తయారీ, గ్రామ ప్రవేశద్వారాల వద్ద శాశ్వత స్వాగత బోర్డులు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణం, చెత్త నిల్వకు ప్రత్యేక బిన్లు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై తీర్మానాలు చేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి గారు,ఎన్. జగన్ మోహన్ రెడ్డి గారు, సర్పంచ్ లక్ష్మీదేవి గారు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధి హామీ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొని గ్రామ సభను విజయవంతం చేశారు.

# క్రీడల్లో సత్తా చాటిన ఎస్ కే పి డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు

గుంతకల్లు ప్రతినిధి, పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):

ఎస్. కె. పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) విద్యార్థులు క్రీడా పోటీలలో 16 మెడల్స్ సాధించారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో అంతర్ కళాశాలల అథ్లెటిక్ ఛాంపియన్షిప్ 2025 – 26 పోటీలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) అనంతపురం నందు నిర్వహించారు. ఈ పోటీలలో 800 మీటర్ల పురుషుల విభాగంలో హెచ్. మల్లికార్జున సెకండ్ బి ఎ ప్రథమ స్థానం సాధించాడు. 5 కిలోమీటర్ల విభాగంలో బి. శిరీష సెకండ్ బిఎస్సి తృతీయ స్థానం సాధించింది. 10 కిలోమీటర్ల ఉమెన్ విభాగంలో ఎన్. ప్రమీల సెకండ్ బిఎస్సి ద్వితీయ స్థానం సాధించింది. జి. స్వప్న తృతీయ స్థానం సాధించింది. 1500 మీటర్ల ఉమెన్ విభాగంలో ఆర్. దీపిక ఫస్ట్ బీఎస్సీ ద్వితీయ స్థానం సాధించింది. హై జంప్ ఉమెన్ విభాగంలో జి స్వప్న



తృతీయ స్థానం సాధించింది.400 మీటర్ల ఉమెన్ విభాగంలో ఎం. అనురాధ సెకండ్ బిఎస్సి, పురుషుల విభాగంలో పి. సురేష్ ఫస్ట్ బీకాం తృతీయ స్థానం సాధించారు. 4ఐ400 మీటర్ల రిలే విభాగంలో హెచ్. మల్లికార్జున, ఎం. విష్ణు, డి. బన్నీ, పి సురేష్ మరియు ఉమెన్ విభాగంలో ఎన్. ప్రమీల, షేక్ హర్షద్ భాను, జి. స్వప్న, ఆర్. దీపిక తృతీయ స్థానం సాధించారు. మొత్తంగా శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ పరిధిలోని అంతర్ కళాశాలల అథ్లెటిక్ ఛాంపియన్షిప్ 2025– 26 పోటీలలో ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాలుగో స్థానం సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులందరూ ఆన్లైన్ గేమ్స్ తగ్గించి గ్రౌండ్లో వ్యాయామం మరియు క్రీడల పట్ల ఆసక్తి చూపి క్రీడలలో పాల్గొని మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. మన కళాశాల విద్యార్థులు ఇదేవిధంగా ముందు ముందు అనేక విజయాలు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ. రవి శంకర్ శర్మ, ఫిజికల్ డైరెక్టర్ జి. సురేష్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డాక్టర్. సి. బాలకృష్ణ స్పోర్ట్స్ కమిటీ మెంబర్స్ ఎం. నారాయణ ఎస్. దేవి చైతన్య, మర్రి స్వామి మరియు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

# "బాల్యవివాహాలపై అవగాహన"

రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్ – బసవరాజు శాస్త్రి(శుభోదయం న్యూస్):

కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాబోవు జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల ఐదు నుండి 12వ తేదీ వరకు యువతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు లో భాగంగా రాయదుర్గం మండల న్యాయ సేవాసమితి మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ ఎన్సిసి సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ చర్చను ప్రారంభిస్తూ చట్టాన్ని అనుసరించి మహిళలకు అబ్బాయిలకు నిర్ణయించిన వయసు ప్రకారమే వివాహాలు జరగాల్సి ఉండగా ఇది అతిక్రమించి బాల్య వివాహాలు జరుగుతున్నాయని ఇది చట్టరీత్యా నేరం అవుతుంది. శారీరికంగా మానసికంగా పరిపక్వత గాని లేని వయసులో వివాహాలు చేసుకోవడం సామాజిక వెనుకబాటుతనాన్ని తెలియజేస్తుంది అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 2006లో ప్రభుత్వ చట్టాన్ని అనుసరించి, బాల్యవివాహాలు చేసుకోవడం నేరమన్నారు. అయినప్పటికీ బాల్యవివాహాలు జరుగుతూ ఉండడం బాధాకరమన్నారు. ముఖ్య వక్తలుగా విచ్చేసిన రాయదుర్గం న్యాయ సేవా సమితి న్యాయవాదులు పృథ్వీరాజ్,రాజశేఖర్ రెడ్డి, కుల్లాయప్ప లు ప్రసంగిస్తూ విద్యార్థినీ,విద్యార్థులు చట్టాల గురించి తెలుసుకొని మీ మీ ప్రాంతాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే దానికి సంబంధించిన సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందజేసినట్లయితే బాలవివాహాలను నివారించిన వారవుతారని అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువకులైన మీకు ఈ అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంలో ఉన్న ముఖ్య ఉద్దేశం మీరు చైతన్యవంతులై, మీ చుట్టూ ఉన్న సమాజాన్ని చైతన్యవంతం చేయాల్సి ఉందన్నారు. అవ్వ, తాతల మరణ సంభవకాలం సమీపిస్తున్నదనే లాంటి



కారణాలతో చిన్న వయసులో పెళ్లి చేయడం అనాగరికమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులు తమ యొక్క సందేహాలను వెలిబుచ్చి, తమకు అనుభవంలో ఉన్న బాల్యవివాహ సంఘటనల గురించి సభలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా" కే. లక్ష్మీనారాయణ,,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డి నారాయణ, జి కోదండరాములు, దొడ్డనాగప్ప మరియు ఎన్సిసి క్యాడేట్ లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# కమ్మవారు చెబితే కమ్మగా ఉంటుందా కాలువ గారు??

**కమ్మవారిపై కరుణెందుకు??**

**దీనులు దళితులంటే చిన్న చూపు ఎందుకు - గౌని ప్రతాప్ రెడ్డి**

రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్ – బసవరాజు శాస్త్రి (శుభోదయం న్యూస్):

దళితులు, రెడ్ల గురించి అపహాస్యం చేస్తూ మాట్లాడిన కాలవ శ్రీనివాసులు గారు బేషరతుగా క్షమాపణ చెప్పాలి ఈరోజు రాయదుర్గం నియోజకవర్గం రాజకీయ చరిత్రలో బ్లాక్ డే అని చెప్పవచ్చు.తెలుగుదేశం పార్టీ గుర్తు అయిన సైకిల్ గుర్తుపై గెలిచిన ఒకే ఒక్క ఎంపీటీసీ కూడా లేకపోయినా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎంపీపీగా గెలుపొందారు అని బీరాలు పోతున్న తెలుగుదేశం పార్టీ నాయకుల్లారా ప్రజా తీర్పుకైనా మీరు విలువిస్తారని ప్రజాస్వామ్య పునాదులని మీరు కాపాడుతారని రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు భ్రమ పడి, పొరపాటుగా మిమ్మల్ని నెత్తిమీద పెట్టుకుంటే ఈరోజు ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ ధనబలంతో భుజ బలంతో అధికార మదంతో తిమ్మిని బొమ్మిని చేసి ఈరోజు మీరు చేసిన వికాటాట్ట హాసం మీ రాజకీయ జీవితానికి చరమగీతం పాడబోతోంది. కాలవగారిలోని కపటనీతి, కాలవగారిలో దాగివున్న కాలకేయుడు, కాలవలో దాగివున్న అధికార దాహం, అవకాశవాదం అన్నీ ఈరోజు బట్టబయలైపోయాయి.నిన్న మేకవన్నె పులిలా మీరు ఇచ్చిన స్టేట్మెంట్ " కేవలం ఒక చిన్న ఎంపీపీ పదవి కోసం మేము ఆరాటపడటం లేదు, కనేకల్లులో ఎస్సీ మహిళకు ఎంపీపీ పదవి వస్తే మేము పట్టించుకున్న పాపాన పోలేదు, ఇప్పుడు కూడా మాకు అవసరం లేదు అని మీరు బీరాలు పలికి, మీరు ఎంపీ గారితో పాటు ఆ చిన్న పదవికి జరిగిన ఎన్నికలలో పోటీలో పాల్గొనాల్సిన అవసరం ఏమి వచ్చింది. కనేకల్లులో ఎస్సీ మహిళకు ఎంపీపీ రిజర్వ్ స్థానం కాబట్టి అక్కడ వారు ధనబలంతో భుజబలంతో గెలవ గెలవలేరు అని మీకు తెలుసు కాబట్టి మీరు కనేకల్ ఎంపీపీ ఎన్నికల విషయంలో పాలు పంచుకోలేదు, కానీ, బొమ్మనహాళ్ మండలంలో ఉన్న అగ్రవర్ణ నేతలు తమ భుజబలం, ధనబలంతో మీ అండదండలతో ముందుకెళ్లారు, మీ కపట నీతితోనే ఎంపీపీగా ఎన్నికయ్యారు, దీన్ని బట్టి చూస్తే మీకు దళితులు అంటే ఎంత చులకనో అగ్రవర్ణాలు అంటే ఎంత ప్రేమ అనేది చెప్పకనే చెప్పారు.నిన్న మీరు విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటలు మీ అధికార మదానికి దర్పణం, ఏ ఊరు రెడ్డైనా మరో ఊరికి పోలి గాడు అని మీరు అంటుంటే, మీది ఏ ఊరు కాలువ గారు? మీరు ఏ నియోజకవర్గం నుంచి వచ్చారు కాల్వ గారు? అని రాయదుర్గం ప్రజలు ఇప్పుడు చర్చించుకుంటున్నారు, స్థానికేతరుడైన కాలవ గారు కపటనీతితో లేరని, కాలువగారిలో దాగి ఉన్న కాలకేయుడు గురించి తెలియక ఇన్ని రోజులు రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు మిమ్మల్ని నెత్తిమీద మోశారు, స్థానికేతరుడైన మీకు రెండుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన రాయదుర్గం నియోజకవర్గం ప్రజల తీర్పును కూడా మీరు శిరసా వహించకుండా అధికారం మదంతో విర్రవీగి మీకు ఒక్క ఎంపీటీసీ స్థానం కూడా లేకపోయినా మీ పార్టీ తరఫున క్యాండిడేట్ నిలబెట్టి దొడ్డిదారిన ఎంపీపీగా చేసుకుని మీరు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన విధానాన్ని చూసి రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు అసహ్యించుకోవడం నాకు తెలుస్తూనే ఉంది.కాల్వ గారు మీరు మాత్రం వేరే నియోజకవర్గం నుంచి వచ్చి ఇక్కడ ఎమ్మెల్యేగా గెలవచ్చు అధికార దర్పంతో ఏమైనా మాట్లాడొచ్చు కానీ కనేకల్లు రేడ్లు బొమ్మనహల్ మండలానికి వెళ్తే మీరు సహించలేకపోవడం మీ అధికార దర్పంతో వారిని హేళనగా మాట్లాడటం ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు. నిన్న మీరు ఇచ్చిన స్టేట్మెంట్లో దీని దళిత, మరియు రెడ్డి సమాజ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి కాబట్టి మీరు వెంటనే తప్పు తెలుసుకుని క్షమాపణలు చెప్పాలని నేను డిమాండ్ చేస్తున్నాను కాల్వ శ్రీనివాసులు గారు. కనేకల్ దళిత ఎంపీపీ ఎవరో వాళ్ల ముఖం కూడా నేను చూడలేదు



అని మీరు చెప్పడం ఎంత హెయమైన చర్యో మీకు తెలియదా ఎమ్మెల్యే గారు?? తెలుగుదేశం పార్టీలో ఉన్న దీన దళిత సోదర సోదరీమణులు, రెడ్డి సోదర సోదరీమణులు ఇకనైనా మేల్కొని తెలుగుదేశం పార్టీ మరియు కాలువ శ్రీనివాసులు గారి నిజస్వరూపాన్ని తెలుసుకుంటారని భావిస్తున్నాను.రాయదుర్గం నియోజకవర్గం లో ప్రజాస్వామ్యం ఖునీ అయినందున నా ప్రగాఢ సంతాపం తెలుపుతున్నాను అని గౌని ప్రతాప్ రెడ్డి తెలియజేశారు. రెడ్డి జాతి మరియు దళిత జాతి వ్యతిరేకి అయిన కాలువ శ్రీనివాసులు గారికి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడానికి నిర్ణయించుకున్నారని తెలిసి ఏ గడ్డి తినైన, దొడ్డిదారిలోనైనా బెదిరించైనా, బామాలి అయినా అధికారమే పరమావధిగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ముందు ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురి చేయడమే లక్ష్యంగా ఈ బొమ్మనహాల్ ఎంపీపీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం జరిగింది అని నేను నమ్ముతున్నాను అని గౌని ప్రతాప్ రెడ్డి తెలిపారు.

## మా భూములకు వెళ్లే రస్తాను ఆక్రమించారు

సిద్దవటం మండల, విలేఖరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):

మండల కేంద్రమైన సిద్ధవటం లోని సర్వే నెంబర్ 16 లో మా భూములకు సంబంధించిన రస్తాను పక్క భూమికి చెందిన రైతు ఆక్రమించుకున్నారని స్థానిక రైతులు రాజేష్, సిద్దయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ 3/2లో తమ పొలాల్లోకి వెళ్లేందుకు 20 సంవత్సరాలుగా దారి ఉండేదన్నారు. అయితే పక్క పొలం రైతు దేగన వాండ్ల పల్లికి చెందిన రైతు రహదారి దున్నేసి తన పొలంలో కలుపుకున్నారని ఈ విషయమై సిద్ధవటం తహ సిల్దార్ కు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ తహ సిల్దార్, విఆర్ఓ, సర్వేర్లు వచ్చి పరిశీలించి యధావిధిగా దారి ఏర్పాటు చేయిస్తామని చెప్పారన్నారు. అధికారులు సంబంధిత రైతుకు నీ వద్ద ఉన్న సంబంధిత పత్రాలను తీసుకొని తహసిల్దార్ కార్యాలయం కు రావాలని మూడుసార్లు ఆయనకు నోటీసులు జారీ చేశారన్నారు. అధికారుల నోటీసులను ఆయన ఖాతరు చేయలేదని తెలిపారు. గత నెల 30వ తేదీన కూడా నాలుగవ సారి ఆ రైతుకు నోటీసులు జారీ చేసిఈ నెల 5వ తేదీన తాహసిల్దార్ కార్యాలయం కు



రావాలని నోటీసులు ఇచ్చిన సమాధానం లేదన్నారు. ఈ విషయమై తహసిల్దార్ తిరుమల బాబును ను చరవాణి ద్వారా వివరణ కోరగా ఆయన అందుబాటులో లేడు.

## పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్లో గురజాల డిఎస్పి జగదీష్ మీడియా సమావేశం ఏర్పాటు గంజాయి ముఠాను అదుపులోనికి తీసుకున్నట్లు వెల్లడించిన డిఎస్పీ

పిడుగురాళ్ల టౌన్, రిపోర్టర్ శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్):



పట్టుబడిన వారిలో 5 గురు పురుషులు ఇద్దరు మహిళలు ఉన్నట్లు తెలియజేస్తూ, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలియజేశారు,వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని అన్నారు,ఈ సందర్భంగా గంజాయి అమ్ముతున్న ముఠా నుండి స్వాధీనం చేసుకున్న గంజాయి 5, కిలోల 400 గ్రాములు గంజాయ్ ఇవ్వటానికి వినియోగిస్తున్న స్కూటీని 7, మంది నిందితులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు, ఈ ముఠాలో 6 గురు పిడుగురాళ్ల చెందినవారుగా , ఒకతను రాజుపాలెం మండలం కొండముడు గ్రామానికి చెందినవాడు, పరారీలో ఉన్న ముద్దాయి లు పిడుగురాళ్ల దాచపల్లికి చెందినవారు గుర్తించమన్నారు, పరారీలో ఉన్న ఇద్దరు అబ్బాయిలు కూడా విశాఖపట్నం మరియు ఒరిస్సాలో గంజాయిని ఒక కేజీ 5000 రూపాయలు కొనుక్కునే దానిపైన పట్టుబడిన వాళ్లకు మీరు 10 గ్రాముల చొప్పున చిన్న చిన్న ప్యాకెట్ కవర్లలో పెట్టి ఒక్కొక్కటి 10 గ్రాముల చొప్పున 300 రూపాయల అమ్ముతున్నారని అన్నారు, నిందితులలో పూర్వ నేరచరిత్ర కలిగిఉన్నారని కొందరిపై ఇప్పటికే గంజాయి కేసులు ఉన్నట్లు వెల్లడైందని తెలిపారు, మరియు వినియోగదారులపై సమగ్రత కొనసాగుతుందని అవసరమైతే అదన పు కేసులు నమోదు చేస్తామని తెలిపారు, ఈ కేసులో ప్రతిభ కనబరిచిన పిడుగురాళ్ల సిఐ వెంకటరావు ంఱ నాగరాజును డిఎస్పి జగదీష్ అభినందించారు, ఈ సమావేశంలో సిఐ వెంకటరావు, ఎస్ఐ నాగరాజు ఎస్పై మోహన్ మరియు పోలీసుబ్బంది పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

మంత్రాలయం మండలం, రిపోర్టర్ రవి(శుభోదయం న్యూస్):



రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి పేద విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. సీనియర్ నాయకుడు ఎం.సి. నరసన్న గారి సౌజన్యంతో రూపొందించిన ఈ మెటీరియల్‌ను మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 30 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు వితోబా రావు గారు అందజేశారు. ఈ సందర్భంగా విఠోబా రావు గారు మాట్లాడుతూ, ఎస్టీయూ అందిస్తున్న ఈ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, దీన్ని సద్వినియోగం చేసుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ రామచంద్ర గారు మాట్లాడుతూ, రూ.70 విలువైన ఈ పుస్తకాలను నరసన్న గారు ఉచితంగా అందించడం సంతోషకరమని, విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిష్ఠించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా కౌన్సిలర్ ఎస్. బసవరాజు, సీనియర్ ఉపాధ్యాయులు గోట్ల చంద్రశేఖర్, సజరా సుల్తానా, ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బీ2న్యూస్ చానెల్ క్యాలండర్ ను ఆవిష్కరించిన డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ రావు

వెంకటగిరి నియోజకవర్గం, ఇంచార్జ్ విసీ సుబ్బరాయుడు(శుభోదయం న్యూస్):



తిరుపతి జిల్లా డక్కిలి మండలం బీ2 న్యూస్ చానెల్ క్యాలండర్ ఆవిష్కరణ డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ రావు చేతుల మీదగా సోమవారం డక్కిలి పోలీస్ స్టేషన్లో ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై శివశంకర్ రావు మాట్లాడుతూ బి 2 న్యూస్ ఛానల్ ఎంతో ఆసక్తి గా ప్రజా సమస్యలు పరిష్కారము లో ముందుండి పరిష్కారము చేస్తారు అని చాలా సంతోషకరము అని మీడియా ప్రజాహితం కృషి చేయాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు అలాగే డక్కిలి మండలం ప్రజలకు నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది లక్ష్మీదేవి,వెంకటేశ్వర్లు, వెంకటరమణ బీ2 ఛానల్ తిరుపతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ విసీ సుబ్బరాయుడు పాల్గొన్నారు

## బెస్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ స్వామియే తో ప్రమాణ స్వీకారం చేయుచున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



విజయవాడ గొల్లపూడి బీసీ భవన్లో ఏర్పాటు చేసిన బెస్త సంక్షేమ & అభివృద్ధి కార్పోరేషన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని బాపట్ల పట్టణానికి చెందిన బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ గా చాపా సోమయ్య తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బొమ్మనహాళ్ ఎంపీపీ పీఠం టీడీపీ కైవసం

**-ముల్లంగి నాగమణి విజయం**
**కోరంలో పాల్గొని బహిష్కరణ అంటూ కొందరు సభ్యులు హైడ్రామా**
**భారీ పోలీసు బందోబస్తు మధ్య ఎన్నిక పూర్తి**

రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్ – బసవరాజు శాస్త్రి (శుభోదయం న్యూస్):

బొమ్మనహాళ్ మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవి తెలుగుదేశం పార్టీ ఖాతాలో పడింది. 'ఉప్పరహాళ్ ఎంపీటీసీ సభ్యురాలు ముల్లంగి నాగమణి మెజారిటీ సాధించి ఎంపీపీగా ఎన్నికయ్యారు. పద్మ ఎంపీపీ గా రాజీనామా చేయడంతో, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ జారీ ఆయన నేపథ్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల ప్రత్యేకాధికారి గంగాధర, తహసీల్దార్ మ ఎనివేలు, ఎంపీడీఓ విజయభాస్కర్ ఎన్నిక నిర్వహించారు. ఈఎన్నికకు ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎంఎల్ఏ కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణలు హాజరయ్యారుమం డలంలో 16 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా 15 మంది ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు. ఎంపీపీ ఎన్నికల ప్రత్యేక సమావేశం జరుగుతున్న సమయంలో ఎంపీపీ పదవి కోసం ఆశపడ్డా ఉదేహాళ్ ఎంపీటీసీ సభ్యురాలు కరూరు కల్పనతో మరో ఏడు మంది ఎంపీటీసీ సభ్యులు ఓటింగ్ నందు పాల్గొనకుండా బయటకు వెళ్లారు. మిగిని వారు 7 మంది ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడంతో ఉప్పరాహాళ్ ఎంపీటీసీ, సభ్యురాలు ముల్లంగి నాగమణికి మద్దతుగా 7 మంది చేతులు ఎత్తి వారి మద్దతు తెలిపారు. మెజారిటీ సాధించిన ముల్లంగా నాగమణి విజయం సాధించినట్లు ఎన్నికల ప్రత్యేకాధికారుఇ గంగాధర విజేతగా ప్రకటించారు. అనంతరం మండల అధ్యక్షులుగాఎన్నిక కాబడిన మల్లంగి నాగమణికి ధృవీకరణ పత్రాన్ని ఎన్నికల అధికారి అందించారు. దర్గాహోన్నూరు1 ఎం పీటీసీ సభ్యురాలు నాగరత్నమ్మ గైర్హాజరయ్యారు. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, బొమ్మనహాళ్ ఎస్ఐఐ నబీరసూల్ భారీ బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత ఎన్నిక జరిపించారు.

**కొందరు ఎంపీటీసీలు హైడ్రామా**

మండల పరిషత్'కార్యాలయంలో జరిగిన ఎంపీపీ ఎన్నికలో కొందరు వైసీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు హైడ్రామాకు తెరలేపారు. కోరమ్ పాల్గొని ఎన్నికల ప్రక్రియ మొదలైన తరువాత బహిష్కరణ అంటూ వైసీపీ హైడ్రామాకు తెరలేపడంపై విమర్శలు వ్యక్తం అయ్యాయి. కొందరు ఎంపీటీసీ లు ముల్లంగి నాగమణికి మద్దతు బలంగా మారింది. దీంతో మా ఎంపీటీసీ సభ్యుడుని దాచిపెట్టారని చివరి సమయంలో వదిలిపెట్టారని వైస్ ఎంపీపీ రమేష్, ఎంపీటీసీ సభ్యులు కల్పన, శివశరణమ్మ తదితరులు ఆరోపించారు.

**పట్టుసాధించుకున్న ముల్లంగి సోదరులు**

2019 ఎన్నికల సమయంలో ముల్లంగి నారాయణస్వామి, ముల్లంగి భాస్కర్నాయుడ టీడీపీ నుండి వైసీపీలో చేరారు. వైసీపీ గెలుపుకోసం అప్పుడు ఎంతో



కృషిచేశారు. ఎంపీపీ పదవి కోసం తీవ్ర పోరాటం చేసిన నిరాశ ఎదురైంది. 2024 ఎన్నికల సమయంలో తిరిగి టీడీపీ గూటికి వచ్చారు. ఇటివల పద్మ తన ఎంపీపీ పదవికి వ్యకి బిగత కారణలతో రాజీనామ చేయడంతో ఎంపీటీసీ సభ్యులు కొందరు ముల్లంగి నారాయణస్వామి భార్య నాగమణికి మద్దతు తెలపడంతో ఎంపీపీ గా నాగమణి గెలిచారు. 'దీంతో ఎంపీపీ పదవికోసం పోరాటం చేస్తున్నా వారి పదవి కాలం ముగిసిలోపు ముల్లంగి సోదరు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు టీడీపీ నాయకులు కొత్తపల్లి మల్లికార్జున, కొత్తపల్లి తిమ్మరాజు తదితరుల సహకారంతో ఎంపీపీగా నిలిచామని ముల్లంగి నారాయణస్వామి, బాస్కర్ అన్నారు.

# కొర్రపాటి పల్లెలో విబి జీ రామ్ జి.అవగాహనా కార్యక్రమం





బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బదులుగా వి బి జి రామ్ జి పథకం ప్రవేశ పెట్టిన సందర్భంగా ఈ పథకం గురించి అవగాహన కార్యక్రమాన్ని ఉపాధి హామీ ఈసీ కాజా,టెక్నికల్ అసిస్టెంట్ రామాంజనేయరెడ్డి,ఇన్చార్జి కార్యదర్శి రవీంద్రారెడ్డి, డిజిటల్ అసిస్టెంట్ రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బిజెపి బద్వేల్ అసెంబ్లీ ఇన్చార్జి ఉట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ, మారుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం కోసం,పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీబీ జి రామ్ జి పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకంలో అనేకమైనటువంటి రైతులకు ఉపయోగపడే పనులు ఉన్నాయన్నారు. స్మశానంలో అభివృద్ధిపనులు, సిసి రోడ్లు, కొనేటిగుంతలు,పశువుల పాకలు,వాతావరణ ప్రతికూల పరిస్థితులలో వరదల సమయంలో భూములు కోతకు గురి అయి ,మేటలు వేసిన సందర్భంలో వాటిని చదును చేసుకోవడం, వ్యవసాయ పనులు ఎక్కువగా ఉన్న సమయంలో రెండు నెలలపాటు ఉపాధి హామీ పనులు నిలపదలు చేయడం, పని దినాలు వంద రోజుల నుండి 125 రోజులకు పెంచడం, ఉపాధి హామీ కూలి డబ్బు చెల్లించడంలో ఆలస్యమైన పరిస్థితులలో అపరాధ రుసుముతో చెల్లించడం, పని అని అడిగిన 15 రోజుల్లో కచ్చితంగా చూపించడం,పని చూపించలేని పక్షంలో నిరుద్యోగ భృతి దానంతట అదే శ్రామికుని ఖాతాలో జమ కావడం మొదలు అనేకమైనటువంటి కొత్త పథకాలు ప్రవేశపెట్టారున్నారు. ఈ పథకాల గురించి ఉపాధి హామీ ఈసీ కాజా గారు ప్రజలందరికీ విస్తృతమైనటువంటి అవగాహన కల్పించినందువలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సమావేశానికి విచ్చేసినటువంటి ప్రజలందరూ అభినందనలు తెలిపారు. ఇన్చార్జి కార్యదర్శి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ సంక్రాంతి గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించి రోడ్డు ప్రక్కల పేడ దిబ్బలు వేయకూడదని పరిశుభ్రత పాటించాలని తద్వారా సంపూర్ణమైనటువంటి పరిశుభ్రంగా మన పంచాయతీని తీర్చిదిద్దాలని ప్రజలందరూ సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొరపాటి పల్లి సర్పంచ్ కాశీ లక్ష్మి, మాజీ సర్పంచ్ వెంకటస్వామి రెడ్డి, సిద్ధన్న కిచ్చాయపల్లె ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు జగన్, కిరణ్, సచివాలయ సిబ్బంది కొరపాటి పల్లె కొరపాటి పల్లె, సిద్ధన్న కిచ్చాయపల్లె ప్రజలు పాల్గొన్నారు.

# జోగి బ్రదర్స్ ను తంబళ్లపల్లి కోర్టులో హాజరుపరచిన విజయవాడ పోలీసులు

**వైసీపీ శ్రేణులు జోగి బ్రదర్స్ కు సంఘీభావం తెలుపుతూ అండగా మేమున్నామంటూ హోరున నినాదాలు..**

ఏపీ బ్యూరో – ఉమాశంకర్ శర్మ (శుభోదయం న్యూస్) :-

అన్నమయ్య మదనపల్లి జిల్లా –:– నకిలీ మద్యం కేసులో నిందితులైన జోగి సోదరులను సోమవారం విజయవాడ జైలుకు తరలించారు. ఇటీవల వారిని విచారణ నిమిత్తం ఎక్సైజ్ అధికారులు కస్టడీలోకి తీసుకున్న విషయం అందరికీ విధితమే. ఆదివారంతో వారి కస్టడీ ముగిసింది. దీంతో తిరిగి విజయవాడ కోర్టుకు వారిని తరలిస్తామని పోలీస్ శాఖ అధికారులు పేర్కొన్నారు. తంబళ్లపల్లె కోర్టులో వారిని ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో న్యాయమూర్తి ఉమర్ ఫరూక్ ముందు హాజరు పరిచారు. కోర్టులో హాజరుపరిచిన అనంతరం అక్కడ నుంచి నేరుగా మదనపల్లె సబ్ జైలుకు తాత్కాలికంగా తరలించారు. చట్టపరమైన ప్రక్రియనంతరం తిరిగి వారిని విజయవాడ జైలులో అప్పగిస్తామన్నారు. మూడు రోజులపాటు ఏ32 జోగి రమేశ్, ఏ33 జోగి రాములను విచారించిన కీలక విషయాలు రాబట్టామని తెలిపారు. ఇదిలా ఉండగా జోగి రమేష్ తనయుడు జోగి రమేశ్ కుమార్ రాజీవ్ ముందుగానే తంబళ్లపల్లి కి చేరుకొని నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి వారి స్వగృహంలో కొద్దిసేపు చర్చించారు. ద్వారకానాథ్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుంచి వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తంబళ్లపల్లి కి చేరుకున్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి వీరందరికీ దిశా నిర్దేశం చేశారు. రాత్రి 10 గంటల సమయంలో పెద్ద రెడ్డి ద్వారకానాథ్ రెడ్డితో కలిసి తంబళ్లపల్లె కోర్టు వద్ద రాజీవ్ తండ్రి, చిన్నాన్నను కలిశారు. పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి సూచిస్తూ ధైర్యంగా ఉండమని




మీకు అండగా మేమున్నామంటూ జోగి బ్రదర్స్ కు ధైర్యం చెప్పారు. జోగి రమేశ్ రాజీవ్ తో వారు వ్యక్తిగతంగా మాట్లాడారు. జోగి బ్రదర్స్ తరలింపు నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పోలీసులు తెలియజేశారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా తంబళ్లపల్లె, ములకలచెరువు ఎస్ఐలు అనిల్ కుమార్, ప్రతాప్ ల పర్యవేక్షణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. జోగి రమేష్ ను తీసుకొస్తున్న వాహనం వద్ద వందలాదిగా చేరుకున్నా వైకాపా నాయకులు అడ్డుకొని జై జగన్ జై జై జగన్ నినాదాలతో జోగి అన్న మీకు అండగా మేమున్నామంటూ హోరున నినాదాలు చేశారు. కోర్టు ప్రాంగణం వద్దకు విచ్చేసిన వైసీపీ నాయకులు కార్యకర్తలను నిలువరించిన పోలీసులు జోగి రమేష్ వాహనాన్ని కోర్టు ఆవరణం లోపలికి పంపేలా ఏర్పాట్లు చేశారు.. ఈ కార్యక్రమంలో ములకలచెరువు మండల కన్వీనర్ కోటిరెడ్డి మాధవరెడ్డి, మదనపల్లి వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి, మండల బూత్ కమిటీ అధ్యక్షులు నరేంద్ర, బోనాల చాంద్ భాష, సతీష్, తంబళ్లపల్లి మండల కన్వీనర్ రేపన చౌడేశ్వర, మల్లయ్య కొండ మాజీ చైర్మన్ మల్ రెడ్డి, పిటిఎం ఎంపీపీ మహమ్మద్, ములకల చెరువు మండల ప్రత్యేక ఆహ్వానితుడు సిద్దారెడ్డి, మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ట్రావెల్స్ ఈశ్వర, పార్టీ శ్రేణులు రవి శేఖర్ రెడ్డి, ఉమా మహేష్, శ్రీనివాసులు, యువ నాయకులు జేసీబీ మంజునాథ్ నాయుడు, ఫక్రుద్దీన్, ప్రవీణ్ కుమార్ తదితర వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## హెల్మెట్ గురించి అవగాహన ఎస్సై రవీంద్ర

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



కర్లపాలెం:హెల్మెట్ గురించి అవగాహన కార్యక్రమంలో భాగంగా నంగు సుబ్బారెడ్డి ముఠా మేస్త్రి ఆధ్వర్యంలో ముఠా కూలీలకు హెల్మెట్ ఇప్పించి వారికి రోడ్డు ప్రమాదలు హెల్మెట్ గురించి అవగాహన కల్పిస్తున్న కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర,

## కె.ఏ.డి జెడ్ పి హెచ్ హైస్కూల్‌లో అసంపూర్తి టాయిలెట్ల పూర్తి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

అనకాపల్లి జిల్లా, ప్రతినిధి కిల్లి నాగరాజు (శుభోదయం న్యూస్):



వడ్డాది గ్రామంలో ఉన్న కె,ఏ. డి, జెడ్ పి హెచ్ హైస్కూల్‌లో విద్యార్థుల కోసం నిర్మాణం ప్రారంభమై పూర్తి కాకుండా నిలిచిపోయిన టాయిలెట్లను త్వరగా పూర్తి చేయాలని చోడవరం నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు కె.ఎస్.ఎన్.ఎస్ రాజుని హైస్కూల్ చైర్మన్ కోవెల వెంకటరమణ, హైస్కూల్ హెచ్ఎం కలిసి కోరారు. ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు దొండ గిరిబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ శిరిగిరిశెట్టి శ్రీరామమూర్తి, షేక్ రసూల్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి ఎస్.ఎస్.ఏ డీఈ కి ఫోన్ చేసి వెంటనే అంచనా వ్యయం (ఎస్టిమేట్) సిద్ధం చేసి టాయిలెట్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.

## వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంపై గ్రామ సభ

ఆలమూరు మండల, రిపోర్టర్–శివరాం(శుభోదయం న్యూస్):




మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కొత్త రూపుగా వికసిత్ భారత్ జిరామ్ జీ పథకంపై మండలంలోని జొన్నాడ పంచాయతీ సర్పంచ్ కట్టా శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం గ్రామ సభ నిర్వహించారు. 125 రోజుల వేతన ఉపాధి హామీ తో పాటు నీటి భద్రత, రైతాంగానికి మేలు చేసేవిధంగా వికసిత్ భారత్ జీరామ్ జీ ఉండబోతుందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఆస్తులు ఏర్పాటు చేసే విధంగా, మౌలిక సదుపాయాల కోసం, రహదారుల అనుసంధానం కోసం, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల గదుల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఈ పథకం ఉపయోగ పడుతుందన్నారు. గతంలో 100 రోజులు ఉన్న పనిదినాల సంఖ్య నేడు 125 రోజులకు పెరగడం, వ్యవసాయ పనులకు ఆటంకం లేకుండా 60 రోజులు వ్యవసాయ పనుల సమయంలో విరామం ఉంటుందన్నారు. మిగిలిన రోజుల్లో 125 రోజులు ఉపాధిహామీ గ్యారంటీ లభించడం పేదప్రజలకు మేలు చేసేవిధంగా ఉందని తెలియజేశారు. జీవనోపాధి పెంచడం కూడా ఈ పథకంలో భాగం అన్నారు. పరిసరాలు బాగుండాలంటే అందరూ పారిశుద్ధ్య కార్మికులకు సహకారం అందించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. మన ఇల్లు ఎంత బాగున్నా, మన వీధులు, గ్రామాలు, పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే మనం అనారోగ్యం పాలవడం గ్యారంటీ అన్నారు. అందుకే అందరూ పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలన్నారు.అలాగే అంగన్వాడీ కార్యకర్తలు వారి యొక్క విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని అందుచేతనే మన గ్రామానికి జిల్లా స్థాయిలో స్వచ్ఛత అవార్డు లభించిందని మీగతా వారందరూ కూడా కృషి చేసి మరిన్ని అవార్డులు తీసుకుని రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కార్యదర్శి కె కృష్ణ హెల్త్ అసిస్టెంట్ కె వెంకటేశ్వరరావు, నేతలు ఆదిత్య రెడ్డి,నామాల సూరిబాబు, వార్డు సభ్యులు, ఆర్బికే, హెల్త్, సచివాలయం, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శివశంకర్

తనకల్లు , రిపోర్టర్ రవీంద్ర(శుభోదయం న్యూస్):




తనకల్లు మండల కేంద్రంలోని తారకరామ నగర్ కు చెందిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తనకంటి శివశంకర్, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,ని ఆయన స్వగృహం నందు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలీజేసి ఎన్ టి ఏ డైరీ 2026, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలనువివరిస్తూ వెంటనే పదవ తరగతి 100 రోజులలో భాగంగా మార్కుల నమోదులో ఆలస్యానికి ఉపాధ్యాయులకి ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలని, మరియు పిఆర్సి ప్రకటించాలి. ఆలోపు పిట్మెంట్ 40% ప్రకటించాలని, పెండింగ్ ඔ.ෘා.లను ఇవ్వాలని, నిన్న తమిళనాడు ప్రభుత్వం జూూ విధానం లో చేసిన మార్పులు మన రాష్ట్రశీలో కూడా తేవాలని,సింగల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని, విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రీసత్య సాయి జిల్లా అధ్యక్షుడు. శివశంకర్, పుష్పగిరి ప్రకాష్, రామచంద్ర, రమేష్ తదిరులు పాల్గొన్నారు.

# ఎల్ బి పి అగ్రహారం లో గ్రామసభ ఉపాధి హామీ, స్వచ్ఛ సంక్రాంతిస్వచ్ఛ గ్రామంపై అవగాహన





అనకాపల్లి జిల్లా,
ప్రతినిధి కిల్లి నాగరాజు(శుభోదయం న్యూస్):

ఎల్. బి.పి.అగ్రహారం గ్రామంలో సోమవారం గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ గ్రామసభలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మరియు స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం కార్యక్రమాలపై గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం పేరును లి"వికసిత్ భారత్ జి రామ్ జి"లిగా మార్చినట్లు తెలిపారు. గతంలో గ్రామీణులకు 100 రోజుల పని దినాలు కల్పించగా, ప్రస్తుతం 25 రోజులు పెంచి 125 రోజుల పని కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఉపాధి హామీ పనులు పెరగడం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడి, ఆర్థిక భద్రత కలుగుతుందని గ్రామసభలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అలాగే స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం కార్యక్రమంలో భాగంగా ఎల్.బి.పి.అగ్రహారం గ్రామం ఓడిఎఫ్ (ఓపెన్ డిఫికేషన్ ఫ్రీ) విలేజ్‌గా ఎంపిక కావడం పట్ల గ్రామసభలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎక్కడా విచ్చలవిడిగా చెత్త చెదారం, మలమూత్రం లేకుండా పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మరుగుదొడ్లను వినియోగించాలని ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి క్లాప్ మిత్రులకు ఇవ్వాలని అవగాహన కల్పించారు. మరుగుదొడ్లు లేని కుటుంబాలకు కొత్తగా మరుగుదొడ్లు మంజూరు చేస్తామని, ఇంకుడు గుంతలు లేని వారికి ఇంకుడు గుంతలు శాంక్షన్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. స్వచ్ఛత పాటించడం వల్ల గ్రామ ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు అంటువ్యాధులను నివారించవచ్చని వివరించారు. స్వచ్ఛ గ్రామంగా నిలవాలంటే ప్రజలందరి భాగస్వామ్యం అవసరమని ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ గ్రామసభ కార్యక్రమంలో ఈ ఈ ఓ పి ఎస్ ఎం.వీ.ఎస్ లోవ రాజు గారు, జిల్లా ఉపాధ్యక్షుడు తమరాను దాసు గారు, కోపరేటివ్ ప్రెసిడెంట్ దొండ శ్రీను గారు ఎంపీటీసీ ఎల్లప్ప జగ్గారావు, ఎల్ బి పిఅగ్రహారం సర్పంచ్ ముల్లి శ్రీను, టిడిపి నాయకులు, టీ దేవుడు బాబు, కిల్లి సత్తిబాబు, కొల్లి ఈశ్వరరావు, కన్నబాబు తదితరులు పాల్గొన్నారు. ఎల్ బి పి అగ్రహారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రమణగారు వెంకటలక్ష్మి గారు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, ఉపాధి హామీ పనులు, స్వచ్ఛత అంశాల్లో సమిష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు.

# అనకాపల్లి జిల్లాలో రోడ్లు, బ్రిడ్జిల దుస్థితిపై బీజేపీ ఆందోళన

**ఆడారి ఆనంద్ బాబు అధ్యక్షతలో కలెక్టర్‌కు వినతి**

అనకాపల్లి జిల్లా, ప్రతినిధి కిల్లి నాగరాజు
(శుభోదయం న్యూస్):



అనకాపల్లి జిల్లాలో రహదారులు, బ్రిడ్జిలు అత్యంత దారుణ స్థితిలో ఉన్నాయని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడారి ఆనంద్ బాబు, జిల్లా అధ్యక్షుడు డి. పరమేశ్వరరావు సోమవారం అధికారికంగా లేఖను సమర్పించారు. ప్రజలు సురక్షిత రవాణా సౌకర్యాల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని వారు కోరారు. లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం, చోడవరంనర్సీపట్నం మార్గంలో వడ్డాది వద్ద పెద్దేరు మీద ఉన్న బ్రిడ్జి ఐదేళ్ల క్రితమే కూలిపోయిందని, అలాగే విజయరామరాజుపేట సమీపంలో తాచేరు మీద ఉన్న మరో బ్రిడ్జి నాలుగేళ్ల క్రితం కూలిపోయినా ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టలేదని తెలిపారు. ఇవి జిల్లాకు కీలక మార్గాలు అయినప్పటికీ, ప్రత్యామ్నాయ మార్గాలు దూరంగా ఉండటంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా అనకాపల్లిచోడవరం రహదారి, చోడవరంమాడుగుల ఘాట్ రోడ్, వడ్డాది జంక్షన్ నుంచి నర్సీపట్నం వరకు ఉన్న రహదారులు పూర్తిగా దెబ్బతిని గతుకులతో నిండిపోవడంతో ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయని బీజేపీ విమర్శించింది. మునుపటి ఎన్నికల్లో ఈ మార్గాల్లో కొత్త బ్రిడ్జిలు, రోడ్ల నిర్మాణం చేస్తామని ఇచ్చిన హామీలను కూటమి పార్టీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశంపై తక్షణమే సమీక్ష నిర్వహించి, బ్రిడ్జిలు మరియు రహదారుల నిర్మాణ పనులు ప్రారంభించాలని పరమేశ్వరరావు కోరారు.ఈ కార్యక్రమంలో మేడివాడ కోఆపరేటివ్ చైర్మన్ బుచ్చయ్యపేట బీజేపీ మండల అధ్యక్షుడు సీతా నాగరాజు, రావికమతం బీజేపీ మండల అధ్యక్షుడు గుటాల చిన్న, రావికమతం బీజేపీ ప్రధాన కార్యదర్శి గంట సత్యనారాయణ, అలాగే పార్టీ నాయకులు జి. భానుమూర్తి, వి. కనకమహాలక్ష్మి, ఓ. నాగ, ఎస్. సుకత, టి. లీలా, ఎన్. కమల, కె.వి.వి.ఆర్. గణేష్, శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పాల్యం వారి పల్లె లో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం

తనకల్లు ,రిపోర్టర్ రవీంద్ర
(శుభోదయం న్యూస్):



శ్రీ సత్య సాయి జిల్లా, తనకల్లు మండలం, బొంతలపల్లి పశు వైద్యశాల పరిధిలోని పాల్యం వారి పల్లి గ్రామం నందు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ కార్యక్రమము డి.ఎ.హెచ్.ఓ- పుట్టపర్తి, డి.డి - పెనుగొండ, ఈవో - డి.ఎల్.డి.ఏ అనంతపురం వారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ప్రదర్శన కొరకు 60 దూడలను బొంతలపల్లి , టి.సదుం , కొక్కంటి, కోర్తికోట గ్రామ ప్రజలు తీసుకురావడమైనది. అన్ని దూడలను పరిశీలించి బహుమతులు ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతి శ్రీ హరి ప్రసాద్, ఉస్తిలి పల్లి అనే రైతు దూడకు ఇవ్వడం జరిగింది.డాక్టర్ సుభదాసు ,ణూాఃణూ,పుట్టపర్తి గారు మాట్లాడుతూ ఎదకు వచ్చినటువంటి పశువులకు ఆడ దూడ పుట్టే ఎద సూదిని ఉచితంగా అందించే కార్యక్రమం వచ్చిందని 1850 రూపాయలు విలువచేసే ఎద సూదిని ఉచితంగా పశువులకు వేస్తారని ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని భవిష్యత్తులో మగదూడలు పుడితే వాటిని పెంచుకోలేక అమ్ముకొనే పరిస్థితి రాకూడదని తెలియజేశారు. డాక్టర్ వెంకటేష్ గారు ఈవో ణూణూ మాట్లాడుతూ దూడల ప్రదర్శన ప్రతి మండలంలో ఒకటి ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని వచ్చిన రైతులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరిజ,డాక్టర్ ఎం కేశవయ్య , డాక్టర్ శివ శంకర నాయక్, పి హరినాథ్ రెడ్డి ,డాక్టర్ ఎం రవి నాయక్, పి విజయకుమార్ మరియు పశు వైద్యసహాయకులు పాల్గొన్నారు

# నూతన బొమ్మనహాల్ ఎంపీపీ నాగమణి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన కనేకల్ టిడిపి నాయకులు

కనేకల్ మండల,
రిపోర్టర్ మాల్యం కిరణ్ కుమార్(శుభోదయం న్యూస్):



బొమ్మనహళ్ మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవి తెలుగుదేశం పార్టీ ఖాతాలోకి వెళ్లింది. ఉప్పరహాళ్ ఎంపిటీసీ సభ్యురాలు ముల్లంగి నాగమణి మెజారిటీ సాధించి ఎంపీపీగా ఎన్నికయ్యారు. పద్మ ఎంపీపీ రాజీనామాతో ఖాళీ అయిన పదవికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయగా, సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ ఎన్నికలను ఎన్నికల ప్రత్యేకాధికారి గంగాధర, తహసీల్దార్ మునివేలు ఎంపీడీఓ విజయభాస్కర్ పర్యవేక్షణలో నిర్వహించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హాజరై ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.మండలంలో మొత్తం 16 మంది ఎంపిటీసీ సభ్యులు ఉండగా, 15 మంది హాజరయ్యారు. ఎంపీపీ పదవిపై ఆశలు పెట్టుకున్న ఉదేహాళ్ ఎంపిటీసీ సభ్యురాలు కరూరు కల్పనతో పాటు మరో ఏడుగురు సభ్యులు ఓటింగ్‌కు దూరంగా వెళ్లిపోవడంతో, ఎన్నికల ప్రక్రియలో మిగిలిన 7 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ ఏడుగురు సభ్యులు ముల్లంగి నాగమణికి మద్దతుగా చేతులు ఎత్తడంతో ఆమె ఏకగ్రీవంగా మెజారిటీ సాధించారు.ఎంపీపీగా ఎన్నికైన నాగమణి దంపతులను కనేకల్ తెలుగుదేశం పార్టీ నాయకులు వేలూరు మరియప్ప, హనుమాపురం జయరామ్ చౌదరి (సర్పంచ్) మర్యాదపూర్వకంగా కలసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ విజయం మండలంలో తెలుగుదేశం పార్టీ బలాన్ని మరోసారి నిరూపించిందని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

# కాలువలో చెత్త వేస్తున్న వారిపై చర్యలు తప్పవు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి

ఆలమూరు,మండల రిపోర్టర్-శివరాం(శుభోదయం న్యూస్):



పంట కాలువల్లో చెత్త చెదారం వేసేవారిపై కఠిన చర్యలు తప్పవని చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి అన్నారు. మండలంలోని జొన్నాడ ప్రధాన కాలువ, పిల్ల కాలువలలో చెత్తాచెదారం నిండి ఉండడాన్ని చూసి సోమవారం దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి సంబంధిత పంచాయతీ అధికారులతో పరిస్థితిని సమీక్షంచారు. అలాగే ప్రోక్లైన్ వినియోగించి వాటి తొలగింపులు తోపాటుగా కాలువల్లో పెరిగిన తూటు కాడ, గుర్రపు డెక్క వంటి వాటిని తొలగింపులు చేపట్టారు. అలాగే ప్రధాన కాలువలో అటుగా వెళ్లేవారు కానీ స్థానికులు గాని ఎవరైనా చెత్తాచెదారం వేస్తూ ఉంటే ఫోటో తీసి నాకు పంపించాలని నీటిపారుదల శాఖ సిబ్బందికి ఆదేశించారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని గారపాటి కఠినంగా చెప్పారు. ఈ విషయంపై ప్రతినెల ప్రభుత్వం మూడో శనివారం ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. దీనిపై ప్రజల్లో మార్పు రావాలని, పూర్తి అవగాహన రాహిత్యంతో కాలువల్లో ఇలాంటి చెత్త చెదారం చేయడం వల్ల నీటి ప్రవాహానికి అటంకంగా కలుగుతుందన్నారు. అంతేకాకుండా సాగు నీరు కలుషిత వాతావరణంలో సరఫరా అవుతాయన్నారు. కాబట్టి మన పరిసరాలు మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని గారపాటి హితవు పలికారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ఆలమూరు మండల, రిపోర్టర్ శివరాం(శుభోదయం న్యూస్):



స్త్రీలకు విద్య ద్వారానే, స్వయం సమృద్ధి ఏర్పడుతుందని విశ్వసించి, దేశంలో తొలి బాలికా పాఠశాలను స్థాపించి, భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయునిగా ఎన్నో అవమానాలను, మరెన్నో అవాంతరాలను అధిగమించి, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు ధీటుగా నిలబడిన ధీర వనిత సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు సోమవారం ఎస్ టి యు ఆలమూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో మండలంలోని మూడు క్లస్టర్ల ప్రధాన పాఠశాలలైన చెముడులంక, నర్సిపూడి, ఆలమూరు ఉన్నాయి. అలాగే ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉమ, సుజాత, వి.మాధవిలత, పి.వెంకటలక్ష్మి, ఎం.నాగ లలిత కుమారి, సిహెచ్. సుహాసిని రాణి లకు వారంతా ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు మండల శాఖ అధ్యక్షులు సలాది శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి వాసా దుర్గాప్రసాద్, ఆర్థిక కార్యదర్శి ఎం.దాస్, మండల శాఖ మహిళా అధ్యక్షురాలు పి.శ్రావణి, జిల్లా మహిళా కార్యదర్శి సుజాత, రాష్ట్ర కౌన్సిలర్ చక్రవర్తి, విద్యా భవన్ కన్వీనర్ ఎస్.ఎన్. మూర్తి, సి.పి.ఎస్ కన్వీనర్ ప్రకాష్ సీనియర్ నాయకులు రాజగోపాల్, యేసు రాజు, చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# పుంగనూరు శాసనసభ్యులను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీఎండీసీ మాజీ చైర్మన్ - హరీష్ రెడ్డి

ఏపీ బ్యూరో ఇంచార్జ్ - ఉమా శంకర్ శర్మ (శుభోదయం న్యూస్) :-



అన్నమయ్య జిల్లా -:- తిరుపతిలోని పుంగనూరు శాసనసభ్యులు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వారి స్వగృహంలో రాష్ట్ర ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛ మందించి సన్మానించారు. నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పీలేరు నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు సంబంధించిన మౌలిక వసతులు, సాగునీరు, రహదారులు, ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై హరీష్ రెడ్డి మాజీ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తుంటామని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ పరంగా అవసరమైన సహకారమందిస్తామని తెలిపారు. వైయస్ఆర్ సీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పని చేయాలని వైఎస్ఆర్ సీపీకి పూర్వ వైభవం తీసుకురావాలని సూచించారు. అదే విధంగా రాష్ట్ర ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తున్నామని అందరితో మమేకమై కలిసి మరింత నూతనోత్సాహంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డితో పాటు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున రెడ్డి, ద్వారకనాథ రెడ్డి, గండబోయన పల్లి శ్రీనివాసులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు..

# గుక్కెడు నీళ్లు అందివ్వండి మహాప్రభో..

**వేసవి రాకనే నీటి ఎద్దడా..**
**పేరుకే నగర పంచాయతీ -**
**ఎటు వైపు చూసినా సమస్యలే..!**
**బోరు మరమ్మత్తులు త్వరగా చేయించి తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి..**

ఏపీ బ్యూరో - ఉమాశంకర్ శర్మ
(శుభోదయం న్యూస్) :-



అన్నమయ్య మదనపల్లి జిల్లా –:– స్థానిక నియోజకవర్గ పరిధిలోని బి. కొత్తకోట నగర పంచాయతీ కేంద్రంలోని స్థానికులు తాగునీటి కోసం రోడ్డెక్కి ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. కొద్దిసేపు వాహనాలను ఆపేసి తమ సమస్యను పరిష్కారం చేసే వరకు కదలబోమంటూ మండుటెండలో బైఠాయించారు. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్ సమస్య తలెత్తింది. ముందే ట్రాఫిక్ సమస్యతో ఎదురీదుతున్న బి.కొత్తకోటలో సోమవారం కొద్దిసేపు వాహనాలు ఆగిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. స్థానిక బైపాస్ రోడ్డులో నెల రోజులుగా కుళాయిలలో నీటి చుక్క రావడంలేదని నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. నీటి సమస్యపై పలుమార్లు అధికారులకు విన్నవించిన నేరుగా వెళ్లి కలిసి తమ సమస్యను చెప్పిన పట్టించుకునే నాథుడు లేదని ఏదో ఒకటి చెప్పి తప్పించుకుంటున్నారని పట్టించుకోకుండా పొంతలనేని సమాధానాలు చెప్తూ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధి లేని పరిస్థితుల్లో మహిళలంతా ఖాళీ బిందెలతో నిరసన చేపట్టడంపై కూటమి ప్రభుత్వ పాలన ఇంతేనంటూ పలువురు మండిపడుతున్నారు. గుక్కెడు నీళ్లు అందించలేని ప్రభుత్వం పాలన ఎలా చేస్తుందంటూ విమర్శించారు. వేసవి రాకనే నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. సకాలంలో వర్షాలు బాగా కురిసిన పట్టణాలకు ఎందుకు నీటి సరఫరా చేయడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడు అధికారాన్ని చేపట్టిన తాగునీటికి ఇబ్బందేనంటూ పలువురు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగర కమిషనర్ ఉన్నా లేనట్టేనని పట్టణ సమస్యలను గాలి కొదిలేసారని సమస్యలు ఇక ఎవరికి చెప్పాలంటూ స్థానికులు మండిపడుతున్నారు. ఏ అధికారికి చెప్పిన వినిపించుకోరని నగర పంచాయతీ కమిషనర్ కు చెప్పిన సమస్యను పెడచెవిన పెడుతున్నారని కమిషనర్ తీరుపై మండిపడ్డారు. ఓ పక్కేమో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని చెబుతుంటే ఇక్కడేమో సమస్య ఎదుర్కొంటున్న పట్టించుకునే నాథుడే లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్థానికులు మాట్లాడుతూ పీటిఎం రోడ్డులో గల బైపాస్ లింకు రోడ్డు రాజా ఫంక్షన్ హాల్ ఎదుట ఉన్న బోరు మరమ్మత్తులు చేయించలేక మరుగున పడింది. ఈ బోరు నుంచి నే పట్టణానికి నీటి సరఫరా జరుగుతోంది. నెల రోజులుగా నిరుపయోగంగా ఉన్న బోరును మరమ్మత్తులు చేయించకుండా అలాగే కాలం వెలదోస్తున్నారు. ఆ బోరు మరమ్మతులు చేయిస్తే పట్టణానికి నీటి కొరత ఉండదు. ఎటువైపు చూసిన చెరువులలో, కుంటల్లో నీళ్లు నిండుగా ఉన్నాయి. కానీ సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో నీటి కొరత ఏర్పడుతోందని స్థానికులు మండిపడుతున్నారు. దీనిపై నగర కమిషనర్ వివరణ ఇస్తూ ట్యాంకర్ ద్వారా నీళ్లు సరఫరా చేస్తామని కొద్ది రోజుల్లో బోరు మరమ్మతులు చేయించి నీటి ఎద్దడి రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. దీనిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ట్యాంకర్లు రావడానికి వీళ్లేని పరిస్థితి ఉందని రోడ్డంతా అక్రమాలకు గురైందని ట్యాంకర్ రావడానికి ఎలా వీలు పడుతుందని ఏదేమైనా బోరు మరమ్మతులు చేయించాలని లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని స్థానికులు హెచ్చరించారు. అలాగే బి.కొత్తకోటలో ఇతర వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యగా దోమల నివారణకు గత నెలలో ఓసారి శానిటైజేషన్ చేశారు. ఆ తర్వాత నుంచి ఇంతవరకు ఎలాంటి దోమల నివారణకు మందు స్ప్రే చేయలేదని స్పాట్ మిషన్ ఉందా. లేక అది కనుమరుగయిందా అంటూ స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ సమస్యలన్నీ చూస్తుంటే నగర పంచాయతీకి చెందిన కమిషనర్ పట్టణాభివృద్ధిని పట్టించుకుంటున్నారా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో రెడ్డప్ప నర్సరీ, కాల్వపల్లి హరినాథ్, సుమియా, నారాయణమ్మ, సరస్వతి, లక్ష్మీదేవమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు..

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్

- ప్రజల నుంచి ఫిర్యాదుల వెల్లువా..
- తక్షణమే అధికారులతో పరిష్కార మార్గం..
- ఆరాధ్య దైవమైన మల్లయ్యను దర్శించుకున్న నియోజకవర్గ శాసనసభ్యులు..
- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన
- పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి

ఏపీ బ్యూరో - ఉమాశంకర్ శర్మ
(శుభోదయం న్యూస్) :-



అన్నమయ్య మదనపల్లి జిల్లా –:– స్థానిక నియోజకవర్గ పరిధిలోని తంబళ్లపల్లి మండల కేంద్రమైన స్థానిక శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పోరాటమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన తమ సమస్యల పరిష్కారం కొరకు విచ్చేసిన ప్రజల నుంచి వినతులను స్వీకరించి అధికారులకు తక్షణమే విన్నవించి సమస్యల పరిష్కారాన్ని చూపారు. పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి ప్రజలకు విన్నవిస్తూ ఇక ఈ కూటమి ప్రభుత్వ పాలన నుంచి విముక్తి కలగాలంటే మూడు సంవత్సరాలు ఓపిక పట్టి భరించాలి. ఆ తర్వాత ఎలాగూ వచ్చేది మన ప్రభుత్వమే. ఎవరు అధైర్య పడొద్దు. అంతా మంచే జరుగుతుంది. ఆ తర్వాత పాలన సస్యశ్యామలంగా సాగుతుంది. గత ప్రభుత్వ పాలన కంటే మరింత ప్రజలకు మంచి జరిగేలా పాలన సాగుతుంది. మళ్లీ పథకాలాన్ని ఇలా వద్దకే చేరుతాయి. ఇప్పుడు తీసేసిన పెన్షన్లు మళ్లీ మన ప్రభుత్వం రాగానే అందరికీ అందుతాయి. రైతన్నలకు మంచి జరుగుతుంది. ఈ కూటమి పాలనలో ఎవరికి మంచి జరగదు. అందరూ ఇబ్బంది పడాల్సిందేనంటూ ద్వారకానాథ్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం అక్కడ నుండి ప్రయాణమై ఆయన ఆరాధ్య దైవమైన మల్లయ్య కొండ లో వెలసిన మహిమాన్వితా క్షేత్రం కోరిన కోరికలు తీర్చే మల్లయ్య గా సంతాన ప్రాప్తి అమ్మవారికి విరాజిల్లుతున్న మల్లికార్జున స్వామి వారి దర్శనానికి వెళ్లి ఆయన్ను దర్శించుకున్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన ద్వారకానాథ్ రెడ్డికి ఆలయ గౌరవ మర్యాదలతో పూర్ణ కుంభాలతో ప్రదక్షిణానంతరం స్వామి వారిని దర్శించుకునే ఏర్పాటు చేశారు. ప్రదక్షిణానంతరం స్వామి వారిని అమ్మవారిని దర్శించుకుని వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పూజారులతో ఆశీర్వచనం స్వీకరించి తీర్థ ప్రసాదాలు పుచ్చుకున్నారు. కొండపై జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. కాంట్రాక్టర్ ను పిలిపించి పనులను అడిగి విచారించారు. మహాశివరాత్రి పర్వదినం రాబోతా ఉందని ఎక్కువ రోజులు సమయం లేదని త్వరగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. స్వామివారి దర్శనం ముగించుకుని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దాదంవారిపల్లి గ్రామ పంచాయతీ వేపల పల్లి గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయన్ని పరామర్శించేందుకు మండల వైసీపీ శ్రేణులు పార్టీ సీనియర్ నాయకులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి ఆర్ సి ఈశ్వర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉమాపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, వేణు రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, క్రాస్ టోపీ నారాయణరెడ్డి, ఫిరోజ్ లతో నేరుగా ఆయన స్వగృహానికి వెళ్లి గోపాల్ రెడ్డి ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని మెరుగైన వైద్యం కొరకు స్పెషలిస్ట్ డాక్టర్ల వద్ద చూపెడుదామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలంటూ మీ కుటుంబానికి అండగా నిలుస్తామని సూచించారు.. ఈ కార్యక్రమాల్లో తంబళ్లపల్లి మండలాధ్యక్షుడు రేపన చౌడేశ్వర, కిషోర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, రవి శేఖర్ రెడ్డి, సిద్ధారెడ్డి, యువ నాయకుడు జేసీబీ మంజునాథ నాయుడు తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధికి మరింత గ్యారంటీ లభిస్తుంది

**కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామ సర్పంచ్ మన్నే సాత్విక**

కంచికచర్ల మండలం,
(శుభోదయం న్యూస్):



వికసిత్ భారత్– గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' ('వీబీ– జీ రామ్ జీ') తో ఉపాధికి మరింత గ్యారంటీ లభిస్తుందని కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామ సర్పంచ్ మన్నే సాత్విక పేర్కొన్నారు. పేరకలపాడులో వీబీ– జీ రామ్ జీ పథకంపై సోమవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సాత్విక మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయటానికి సిద్ధంగా ఉన్న కూలీలకు ఈ చట్టం సంవత్సరంలో 125 రోజులు ఉపాధికి హామీ ఇస్తుందన్నారు. శక్తివంతమైన నిరుద్యోగ భృతి ఏర్పాటు, నిర్ణీత సమయంలో చెల్లింపులు, ఆలస్యానికి పరిహారం ఇవ్వటం పథకం లక్ష్యమన్నారు. ఈ పథకంపై గ్రామ పంచాయతీ పర్య వేక్షణ అధికారాలను విస్తృతం చేయటంతో పాటు జీపీఎస్, మొబైల్ ఆధారిత పర్యవేక్షణ ఉంటుందన్నారు. తద్వారా పథకం అమలులో పారదర్శకత ఉంటుందన్నారు. ఈ పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ నక్క నాగేశ్వర రావు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త మెరుగైన ఆరోగ్యం కోసం 50వేల రుపాయలు ఆర్థిక సాయం అందించిన పూల శ్రీనివాస్ రెడ్డి

తనకల్లు , రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్):



కదిరి టౌన్, కుటాగుల్ల 1వ వార్డుకు చెందిన వైసీపీ నాయకులు జ.బాబు గారి కుమారుడు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ విషయం తెలుసుకొని మెరుగైన ఆరోగ్యం కోసం తనవంతు సాయంగా 50 వేల రూపాయల ఆర్థిక సాయం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి అందించారు.అనంతరం ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయడాన్ని నిరసిస్తూ - వైసీపీ యువ నేత భూమన అభినయరెడ్డి ఆందోళన..

**కలెక్టరేట్ ఎదుట శాంతియుతంగా నిర్వహిస్తున్న ర్యాలీని భగ్నం చేసిన పోలీసులు..**

ఏపీ బ్యూరో - ఉమాశంకర్ శర్మ (శుభోదయం న్యూస్) :-



అన్నమయ్య మదనపల్లి జిల్లా –:– రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయడాన్ని నిరసిస్తూ తిరుపతి కలెక్టరేట్ ఎదుట సోమవారం శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న క్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇంఛార్జ్ భూమన అభినయ్ రెడ్డిని తిరుచానూరు పోలీసులు అరెస్టు చేయడంతో అక్కడ ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి హుటాహుటిన తిరుచానూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకొని శాంతియుత ప్రజాస్వామ్య నిరసనపై పోలీసుల అణచివేత చర్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజల హక్కుల కోసం పోరాడే నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని పేర్కొంటూ, వెంటనే అభినయ్ రెడ్డిని విడుదల చేయాలని ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రయోజనాలకు భంగం కలిగించే నిర్ణయాలను వెనక్కి తీసుకునే వరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూమన అభినయ రెడ్డి చేస్తున్న దీక్షకు కవరేజ్ కు వెళ్లిన ప్రముఖ ఛానల్ ఫోటోగ్రాఫర్ కృష్ణ పై పోలీసులు తోసిపడేశారు. ఆయన తీవ్రంగా ఆరోపిస్తూ ఇతర మీడియా ఛానల్ వాళ్లను వదిలి ఈ ధర్నా కవరేజ్ చేస్తున్న తనపై పోలీసులు చేసిన దౌర్జన్యాన్ని ఖండిస్తున్నానని మీడియా అనే గౌరవం కూడా ఇవ్వకుండా పోలీసులు ఇష్టమొచ్చిన రీతిలో వ్యవహరించారని ఫోటోగ్రాఫర్ మండిపడ్డారు..

## గత వైసీపీ పాలనలో విద్యుత్ రంగం అస్తవ్యస్తం - ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉపశమనం.

**: మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్రా రెడ్డి**

మంత్రాలయం మండలం, రిపోర్టర్ -రవి
(శుభోదయం న్యూస్):



మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదివారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి ప్రజలపై భారీ భారం మోపినట్టు ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు సంస్కరణలు చేపట్టి, ప్రజలపై చార్జీల భారం పడకుండా చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన కొనియాడారు. రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చారు. కానీ, ఐదేళ్ల పాలనలో 9 సార్లు చార్జీలు పెంచి ప్రజలపై సుమారు రూ.32 వేల కోట్ల భారం మోపారు. ఇది రాష్ట్ర విద్యుత్ సంస్థలకు రూ.1.29 లక్షల కోట్ల నష్టాలకు దారితీసింది" అని ఆరోపించారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసం విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడి, సోలార్ మరియు గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల పేరుతో రైతులు, ప్రభుత్వ భూములు కబ్జా చేసి సుమారు రూ.20 వేల కోట్ల భారం మోపినట్టు ఆయన తెలిపారు. ఈ అక్రమాలపై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ అయినట్టు పేర్కొన్నారు.అయితే, 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగాన్ని చక్కదిద్దేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్టు రాఘవేంద్ర రెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజలపై విద్యుత్ భారం పడకుండా చూస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయ యూనిట్ చార్జీని రూ.3.50 నుంచి రూ.1.50కి, గృహ వినియోగ యూనిట్‌ను రూ.5.19 నుంచి రూ.4.70కి తగ్గించారు. ఇటీవల రూ.4,498 కోట్ల ట్రూ–అప్ బాకీలను ప్రభుత్వమే భరించి ప్రజలకు ఉపశమనం కల్పించింది" అని ఆయన తెలిపారు.1999లో చంద్రబాబు నాయుడు చేపట్టిన విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచి, 13 నెలల పాటు చార్జీలు పెంచకుండా ప్రజలకు లాభం చేకూర్చినట్టు గుర్తు చేశారు. ప్రస్తుతం పరిశ్రమలు, వ్యాపారాలు, గృహ వినియోగదారులపై పడిన భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్ది, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పెట్టేందుకు చంద్రబాబు గారి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పీజీఆర్ఎస్ అర్జీలకు త్వరతగతిన పరిష్కారం చూపండి.. జిల్లా కలెక్టర్

**25 మండలాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీరు, షెల్టర్ సౌకర్యాలను కల్పించిన - నిశాంత్ కుమార్**

ఏపీ బ్యూరో - ఉమాశంకర్ శర్మ
(శుభోదయం న్యూస్) :-

అన్నమయ్య జిల్లా –:– జిల్లా కేంద్రమైన మదనపల్లి లోని నూతన కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి కేంద్రంగా జిల్లా ఏర్పడ్డాక తొలిసారి నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్వయంగా అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లాకళ్యాణి, జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు, సర్వే ఏడీ భరత్ కుమార్, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ అర్జీలను తక్షణమే స్పందించి నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పీజీఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పీజీఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలను, గ్రామాలను పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో సమస్యలపై పూర్తి అవగాహన అధికారులు కలిగి ఉండాలనన్నారు. జిల్లాలోని ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన లక్ష్యాలను చేరుకునే విధంగా అధికారులు క్రమశిక్షణతో పని చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 281అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

**దూర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారులకు సకల వసతులు..**

అన్నమయ్య జిల్లా మదనపల్లి కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయానికి 25 మండలాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీరు, మండుటెండ నుంచి ఉపశమనం పొందెందుకు టెంట్ సౌకర్యాలను జిల్లా కలెక్టర్ కల్పించారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం మదనపల్లికి వచ్చిన అర్జీదారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సకల వసతులను సమకూర్చారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని హర్షం వ్యక్తం చేశారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..**

తంబళ్లపల్లి నియోజకవర్గ పరిధిలోని బి.కొత్తకోట నగర పంచాయతీకి చెందిన అమ్మ జాన్ అనే మహిళ జిల్లా కలెక్టర్ ను కలిసి తన సమస్యను వివరించింది. తన ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న మహబూబ్ ఖాన్ ఎడాదిన్నర కిందట మరణించాడని తాను నిరుపేదనని తనకు ఎటువంటి జీవనం లేదని వృద్ధాప్యంలో ఉన్న తనకు ఆసరాగా నిలవాలని వితంతు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరింది. మదనపల్లి లోని రంగారెడ్డి కాలనీకి చెందిన మరో మహిళ రెడ్డమ్మ భర్త ఏ నారాయణ 10 సంవత్సరాలుగా ఏపీఎస్ ఆర్టీసీలో డ్రైవర్ గా పని చేస్తూ ఆకస్మిక గుండె పోటుతో మరణించాడని ఇద్దరు పిల్లలు ఉన్నారని వారిని పోషించు కోవడం కష్టంగా మారిందని మా కుటుంబం జీవనాధారం కొరకు తమ కుమారుడు హేమంత్ కుమార్ కు ఉద్యోగం ఇప్పించవలసిందిగా కోరింది. పిటిఎం మండల కేంద్రమైన కందుకూరు గ్రామానికి చెందిన రైతులు ఎస్ సాబ్ జాన్,



ఈరప్ప, వెంకటరత్నం, వెంకటరమణ తదితరులు తాము 2014లో హంద్రీనీవా కాలవ కోసం మా భూములను తీసుకున్నారని ఇంతవరకు మాకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదని పలుమార్లు అధికారులకు అర్జీలను ఇవ్వడం తప్ప ఒరిగిందేమి లేదని 2020 ఆగస్టు 25 మాకు బిల్లు మంజూరు చేశారని అధికారులు చెప్తున్నారు. కానీ ఇంత వరకు నష్ట పరిహారం అందలేదని మాపై దయవుంచి మాకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు విన్నవించారు. పిటీఎం మండల కేంద్రమైన కందుకూరు గ్రామానికి చెందిన పీ.కే సోమశేఖర్ కు చెందిన సర్వేనెంబర్ 1132లో5.46 సెంట్లు భూమి ని సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గతంలో వేరే వారి వద్ద నుంచి భూమి కొనుగోలు చేసినప్పుడు దారి సమస్య లేదని ప్రస్తుతం అటువైపు భూములున్నా స్వరూప్ రాజ్, జగదీష్, మహబూబ్ పీర్ అనేవాళ్లకు దారి సమస్య ఉందని తమకు మీరే చొరవ చూపాలని ఎలాంటి సమస్య తలెత్తకుండా పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు వివిధ రకాల అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# గత వైసీపీ పాలనలో విద్యుత్ రంగం అస్తవ్యస్తం ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉపశమనం

**: మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్రా రెడ్డి**

మంత్రాలయం మండలం, రిపోర్టర్ -రవి
(శుభోదయం న్యూస్):

మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదివారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి ప్రజలపై భారీ భారం మోపినట్టు ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు సంస్కరణలు చేపట్టి, ప్రజలపై చార్జీల భారం పడకుండా చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన కొనియాడారు. రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చారు. కానీ, ఐదేళ్ల పాలనలో 9 సార్లు చార్జీలు పెంచి ప్రజలపై సుమారు రూ.32 వేల కోట్ల భారం మోపారు. ఇది రాష్ట్ర విద్యుత్ సంస్థలకు రూ.1.29 లక్షల కోట్ల నష్టాలకు దారితీసింది“ అని ఆరోపించారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసం విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడి, సోలార్ మరియు గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల పేరుతో రైతులు, ప్రభుత్వ భూములు కబ్జా చేసి సుమారు రూ.20 వేల కోట్ల భారం మోపినట్టు ఆయన తెలిపారు. ఈ అక్రమాలపై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ అయినట్టు పేర్కొన్నారు.అయితే, 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగాన్ని చక్కదిద్దేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్టు రాఘవేంద్ర రెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజలపై విద్యుత్ భారం పడకుండా చూస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయ యూనిట్ చార్జీని రూ.3.50 నుంచి రూ.1.50కి, గృహ వినియోగ యూనిట్ను రూ.5.19 నుంచి రూ.4.70కి తగ్గించారు. ఇటీవల రూ.4,498 కోట్ల ట్రూ–అప్ బాకీలను ప్రభుత్వమే భరించి ప్రజలకు ఉపశమనం కల్పించింది“ అని ఆయన తెలిపారు.1999లో చంద్రబాబు నాయుడు చేపట్టిన విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచి, 13 నెలల పాటు చార్జీలు పెంచకుండా ప్రజలకు లాభం చేకూర్చినట్టు గుర్తు చేశారు. ప్రస్తుతం పరిశ్రమలు, వ్యాపారాలు, గృహ వినియోగదారులపై పడిన భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గత ప్రభుత్వ



తప్పిదాలను సరిదిద్ది, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పెట్టేందుకు చంద్రబాబు గారి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# అన్నమయ్య మదనపల్లి జిల్లా కావడంపై టీడీపీ నాయకుల్లో హర్షం

**విద్యార్థులచే పార్టీ జెండాలు చేతబట్టి బల ప్రదర్శన..**
**స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం..**

ఏపీ బ్యూరో - ఉమాశంకర్ శర్మ
(శుభోదయం న్యూస్) :-

అన్నమయ్య మదనపల్లి జిల్లా –:– స్థానిక నియోజకవర్గ పరిధిలోని ములకలచెరువు మండల కేంద్రమైన స్థానిక మూడు రోడ్ల కూడలిలో పెద్ద ఎత్తున తరలివచ్చిన టీడీపీ శ్రేణుల ఐక్యంలో అన్నమయ్య మదనపల్లి జిల్లా కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచా పేలుస్తూ సోమవారం సింగల్ విండో డైరెక్టర్, బీసీ సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, జనసన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బ్యానర్ల కు పాలాభిషేకం చేసి థాంక్యూ సీఎం సార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఒకరినొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం మూడు రోడ్ల కూడలి నుండి టీడీపీ శ్రేణులు బల ప్రదర్శన చేశారు. ఈ బల ప్రదర్శనలో విద్యార్థులచే అధికార పార్టీ కూటమి జెండాలు చేతబట్టి ర్యాలీ నిర్వహించడంపై పలువురు స్థానికులు, మండల వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు జెండాలు చేతికిచ్చి ర్యాలీగా తీసుకెళ్లడమేంటని విమర్శించారు. టీడీపీ, జనసేన పార్టీలకు




చెందిన శ్రేణులు జెండాలు చేతబట్టి ర్యాలీ పాల్గొనడం సబబే దీన్ని ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిన విషయం. కానీ విద్యార్థులకు పార్టీల జెండాలు ఇవ్వడంపై పలువురు స్థానికులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తప్పు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి ఎర్రగుడి సురేష్, మహిళా నాయకురాలు గంగాదేవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కేవీ రమణ, బీజేపీ మండల అధ్యక్షుడు జయరాంరెడ్డి, మాజీ ఎంపీటీసీలు రవిచంద్ర, చాన్ బాషా, రమణారెడ్డి, సిద్దయ్య. నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు విజయకుమార్, రామకృష్ణంరాజు, భాస్కర్ రెడ్డి, నాయనచెరువుపల్లి జనార్దన్ రెడ్డి, పాస్టర్ శీనా, ప్రభాకర, బుర్ర రమణ, కృష్ణమూర్తి, పాలరాము, శ్రీనివాసులు, అశోక్, ఎగువింటి శంకర, పిడుగు రెడ్డప్ప, మునుస్వామి, రఫీ, వేణుగోపాల్, వెంకటమల్లు సోమశేఖర్ తదితర కూటమి నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ఘనంగా కనిగిరి నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు పందిటి హరీష్ జన్మదిన వేడుకలు.

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



కనిగిరి వాణిజ్య విభాగ అధ్యక్షులు పందిటి హరీష్ జన్మదిన వేడుకలు నెల్లూరు రోడ్డులోని మయూరి ఫంక్షన్ హాల్ నందు కేక్ కట్ చేసి నినాదాలు చేస్తూ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, హాస్పిటల్స్ చైర్మన్ నర్సింగ్ సాంబయ్య, మొబీనా మౌలాలి, ఉప అధ్యక్షులు అంచురి వెంకటరెడ్డి, వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు, ముస్లిం మైనార్టీ నాయకులు కావేరి రసూల్, ఆర్ఆర్ రఫీ, శ్రీ మదన వేణుగోపాల స్వామి ఉత్సవ కమిటీ అధ్యక్షులు బండ్ల నారాయణ, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, తడికిమల్ల సుబ్బారావు, పులి నాయబ్ రసూల్, కావిటి సుబ్బయ్య, కోడిగుంపల నాయబ్ రసూల్, మాలపాటి వెంకటేశ్వర్లు రెడ్డి, ఒగూరు ఏడుకొండలు, మెడబలిమి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు

## వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న సింగల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి.

పామూరు మండల
రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



పామూరు పట్టణ అనిల్ గార్డెన్స్ లో రుసుం ఖాసిం పీరా కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన సింగల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, వెంగయ్య, అట్లూరి రామకృష్ణ రాజు, ఎంసీ మాలకొండయ్య, బాలకేశవరెడ్డి, వెంకట కొండయ్య, ఇండ్ల శీను, కాజా, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాలు పరిశుభ్రత పాటించాలి

**ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్**

కొత్తపట్నం, (శుభోదయం న్యూస్):




కొత్తపట్నం మండలం ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాలు పరిశుభ్రత పాటించాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు.వికసిత్ భారత్ జి రాంజీ, మరియు స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ఉన్న సచివాలయం దగ్గర సోమవారం జరిగింది. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ గ్రామంలో లిప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాలు పరిశుభ్రత, పాటించాలని, ఎక్కడ చెత్తకుప్పలు లేకుండా, వీధులు శుభ్రపరచాలని,ఎస్ డబ్ల్యూ పిసి, కేంద్రం వర్కింగ్ లో ఉండాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. మరియు వికసిత్ భారత్ జీరాంజీ గురించి ఎంపీడీవో కృష్ణ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి కుటుంబానికి 125 పని దినాలు కల్పించబడతాయని, ఇప్పటికే గుర్తించిన పనులు రాబోయే రోజులలో గ్రామంలో జరగాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు పనికి వెళ్లాలని, వ్యవసాయ పనులు జరిగే సమయాలలో 60రోజులు పాటు పనులు నిలిపి వేయపడతాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులు మంజూరు అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీడి సుబ్బారావు ఏపీవో నాగరాజు పంచాయతీ కార్యదర్శి సంపత్ శంకర్ బ్యాంక్ చైర్మన్ గద్దగుడు శ్రీనివాసరావు టిడిపినాయకులు రామచంద్ర గౌడ్ బలగాని వెంకటేశ్వరరావు గేయం సుబ్బారావు గ్రామ పార్టీ అధ్యక్షుడు సింగర్ శీను గ్రామ పార్టీ కన్వీనర్ పూరిని శివ అనిల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేలప్రోలు బ్రహ్మానందంకు పలువురు నివాళులు

ఒంగోలు, (శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారి మఠం ధర్మకర్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ పేలప్రోలు బ్రహ్మానందం గారి పెద్దకర్మ ఒంగోలు గుంటూరు రోడ్ లోని పద్మావతి ఫంక్షన్ నంద జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు మాజీ పార్లమెంటు సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి శాసనసభ్యులు బి ఎన్. విజయ్ కుమార్ మాజీ శాసనసభ్యులు చెంచు గరటయ్య, పి డి సి పిడిసిసి బ్యాంక్ జిల్లా చైర్మన్ కామేపల్లి సీతారామయ్య. ఓడా చైర్మన్ షేక్ రియాజ్ దామచర్ల పూర్ణచంద్రావు మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు మాజీ మున్సిపల్ చైర్మన్లు మంత్రి శ్రీనివాసరావు యక్కల తులసిరావు టిడిపి పార్టీ జిల్లా కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని బ్రహ్మానందం పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పార్టీ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని బ్రహ్మంగారి మఠం ధర్మకర్తగా కర్నూల్ రోడ్డు వ్యాపారస్తుల సమస్యల మీద పనిచేశారని కౌన్సిలర్ ప్రజలకు అందుబాటులో ఉండి స్థానిక సమస్యలు పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతినిధులతో మాట్లాడి పరిష్కరించే వారు అని బ్రహ్మానందం గారు లేని లోటు తీర్చలేని అని వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు మా సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో పేలప్రోలు రామ కృష్ణ పరమ హంస ( బిర్లా) మారెళ్ళ వివేకానంద కాశయ్య స్వామి. కొమ్మి కృష్ణయ్య పోలినేని వెంకటసుబ్బయ్య మారెళ్ళ సుబ్బారావు తో పాటు బ్రహ్మానందం కుమార్తెలు పోలినేని కవిత, నీరు కొండి ఉమ తదితర కుటుంబ సభ్యులు పాల్గొని బ్రహ్మానందం గారికి నివాళులర్పించారు.




# లైన్ క్లియర్.. సాయిపల్లవి హిందీ డెబ్యూ సినిమా రిలీజ్‌పై

మూవీ లవర్స్‌కు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ సాయిపల్లవి. ఈ కోలీవుడ్ అమ్మడు తెలుగు, తమిళం, మలయాళంలో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఇక హిందీలో కూడా సాయిపల్లవి తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అవుతుందని తెలిసిందే. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ నటిస్తోన్న మేరే రహో సినిమాలో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని 2025లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేశారు మేకర్స్. తాజాగా కొత్త రిలీజ్ డేట్ ఫైనల్ చేశారన్న వార్త బయటకు వచ్చింది. లేటెస్ట్ టాక్ ప్రకారం మేరే రహో చిత్రాన్ని జులై రెండో వారంలో విడుదల చేయబోతున్నారట. రిలీజ్ డేట్‌పై మేకర్స్ రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారని బీటౌన్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి సాయిపల్లవి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హిందీ డెబ్యూ మూవీ ఈ ఏడాది సెకండాప్‌లో థియేటర్లలో సందడి చేయనుందన్న వార్తను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్. 2025లో తండేల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సాయిపల్లవి. ఈ భామ ఖాతాలో మరో మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ రామాయణ ఉంది. ఈ మూవీ రెండు పార్టులుగా రాబోతుంది. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న మేరే రహో మూవీని సునీల్ పాండే డైరెక్ట్ చేస్తున్నాడు.



# మృణాళ్ ఠాకూర్‌ను హైదరాబాద్ పిలుస్తోందట.. ఇంతకీ ఎందుకో తెలుసా మరి?

టాలీవుడ్ హీరో అడివిశేష్ మృణాల్ ఠాకూర్ కాంబినేషన్‌లో డెకాయిట్ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే. షనీల్ డియో కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. మేకర్స్ ఫైనల్‌గా ఈ మూవీని ఉగాది కానుకగా మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ గురించి క్రేజీ అప్‌డేట్ షేర్ చేసింది మృణాళ్ ఠాకూర్. డెకాయిట్ ఫైనల్ షెడ్యూల్ పూర్తి చేసేందుకు తాను హైదరాబాద్‌కు వెళ్తున్నానని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఈ పోర్షన్‌తో మృణాళ్ ఠాకూర్‌కు సంబంధించిన పార్ట్ పూర్తి కానుంది. హైదరాబాద్ పిలుస్తోంది.. అంటూ మృణాళ్ ఠాకూర్ షేర్ చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రకాశ్ రాజ్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. డెకాయిట్ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తుండగా.. సునీల్ నారంగ్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. అడివిశేష్ హీరోగా నటించిన క్షణం, గూఢచారి చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన షనీల్ డియో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌పై సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది.



# 'వారణాసి' రిలీజ్ డేట్ ఫిక్స్ .. అంతర్జాతీయ వేదికపై అరుదైన రికార్డు దిశగా..

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ అడ్వెంచర్ ప్రాజెక్ట్ 'వారణాసి' పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కించబోయే ఈ చిత్రం కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే 2027 సమ్మర్‌లో విడుదల చేస్తామని రాజమౌళి అధికారికంగా వెల్లడించగా, తాజాగా ఈ మూవీకి సంబంధించి రిలీజ్ డేట్ దాదాపుగా ఖరారైనట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం 2027 ఏప్రిల్ 9న 'వారణాసి'ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీరామ నవమి రోజున ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తే సినిమాకు మరింత ఆధ్యాత్మిక బలం చేకూరుతుందని టీమ్ భావిస్తున్నట్టు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సినీ వర్గాలు అంటున్నాయి. 'రామాయణం'లోని ఒక కీలక ఘట్టాన్ని ఆధారంగా చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు రాజమౌళి ఇప్పటికే వెల్లడించారు. ఇందులో మహేష్ బాబు శ్రీరాముడిగా కనిపించనున్నారని ప్రచారం సాగుతోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ఆయన 'రుద్ర' అవతారంలో దర్శనమివ్వగా, ఆ లుక్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. కేవలం టైటిల్ గ్లింప్స్‌తోనే అంతర్జాతీయ స్థాయిలో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ ప్రాజెక్ట్ ప్రమోషన్లు రిలీజ్‌కు రెండేళ్ల ముందే ఇంటర్నేషనల్ లెవల్‌లో మొదలయ్యాయి. తాజాగా ఈ మూవీ అనౌన్స్‌మెంట్ టీజర్‌ను పారిస్‌లోని ప్రతిష్టాత్మక 'లే గ్రాండ్ రెక్స్' థియేటర్‌లో ప్రదర్శించనున్నారు. జనవరి 5న రాత్రి 9 గంటలకు బిగ్ స్క్రీన్‌పై ప్రత్యేక ఫార్మాట్‌లో గ్లింప్స్ ప్రదర్శన జరగనుంది. ఈ ఘనత సాధించిన తొలి ఇండియన్ సినిమాగా 'వారణాసి' చరిత్రలో నిలవనుంది. గ్లింప్స్‌ను బట్టి చూస్తే, సృష్టి ఆవిర్భావం నుంచి వారణాసి నగర ప్రాధాన్యత, యజ్ఞ యాగాలు, గుహలు, మణికర్ణిక ఘాట్, చినమస్తా దేవి ఉగ్రరూపం వంటి అంశాలు కథలో కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో రామాయణంలోని ఒక ప్రధాన ఘట్టాన్ని కథలో మిళితం చేస్తూ, మహేష్ బాబు రుద్రుడిగా, రాముడిగా ద్వంద్వ అవతారాల్లో కనిపించనున్నారన్న టాక్ వినిపిస్తోంది.